Registered No. 1118

దినపత్రిక ఆకా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 11-2-42 బుధవారము MADRAS, WEDNESDAY FEBRUARY 11, 1942 ★ No. 308

315162

315162

మీ గొంతును చూచుకొనుడు !

అది మీశరీరములో భయంకర వ్యాధులను పుట్టించు పురుగుల క్రిములు మీలో ప్రవేశించుటకు ముఖద్వారము.

వెంటనే త్వరపడి, యీ ద్వారము గుండా క్రిములు లోపల ప్రవేశింపకుండా కాపాడుకొనుడు.

పుమిలెట్

రుచికరమైన బిళ్ళలు

వ్యాధులను నివారించి, రక్షించును. ఆనాపందు గుణమిందుగలదు. గొంతు, ఊపిరితిత్తులలోని క్రిముల చంపునది.

బెంగాల్ కెమికల్ వారి ప్రాడక్టు

సుద్రసు యేజంట్లు :
యస్. దేశాయి, గౌండర్ అండ్ కో, 41, లండర్ వీధి,

రుచిగల

దగ్గు మందును★

అడుగుడు

మీకు దగ్గు - లేక శ్వాసముగా నుండినప్పుడు మీరు కొనుమందు విషయములో 3 విషయములు జాగ్రత్తగా ఆలోచించుడు : 1. దానిలో మత్తువస్తువు లుండగూడదు. 2 క్రొత్తవి, వాడనిమందులను తిరస్కరింపుడు. 3. మంచి రుచిగలదానికై అడుగుడు. చేంబర్ లేన్స్ కాఫ్ రెమిడీయందు మత్తు పదార్థములు ఏమాత్రమును లేవు. బిడ్డకు సైతము యిది నిరపాయమైనది. ప్రపంచ మంతటను 50 సంవత్సరములుగా లక్షల కొలది దీనిని దగ్గులకు, శ్వాసములకు వాడుచున్నారు. మంచి రుచిగల దగ్గుమందు.

చేంబర్ లేన్స్ కాఫ్ రెమిడీ

కుష్టు, బొల్లి వగైరా

మేహమొచ్చిలు, సెగ, గాలి వాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము

జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా

అద్భుతమైన 2-వ వారము

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

16-2-42 శుక్రవారం

మొదలు

శోభనాచల పిక్చర్సువారి

క్రొత్త తెలుగు టాకీ

భక్త ప్రహ్లాద

గగ్గయ్య, రాజేశ్వరి, రామకృష్ణ శాస్త్రి, కుంచట్ల, నారాయణరావు, వరలక్ష్మి, వరిపూర్ణ, కోటీశ్వరరావు మున్నగు సుప్రసిద్ధులు నటించినది

ఇందుతో ప్రస్తుతము జరుగు యుద్ధరీలుకూడా తెలుగులో ప్రదర్శించబడును.

"పల్నాటి పౌరుషము"

(నాటక. 10 అ॥ అశోకవనము; రామదాసు; కురంగి (కావ్య) ఒక్కొక్కటి 10 అ. పాఠులలో! హృదయమూత్ర వాకేశ్వి. నాక్రొత్త దచ్చువేయింపుచు మీఫోటోచేర్చి (పంగ నామముల రామచంద్రరావు, బ్రాడీపేట, గుంటూరు.)

ఘనసార చందిని

శరగోగమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శరగోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును. సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం. అపమానమునకు చందిని అత్తరు సీసా రు 0-8-0

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా
నెం. 8

రాజా స్నో

HAIR OIL
RAJA SNOW

సోపు-హేరాయిలు-స్నో

రాజా స్నో అందము నిచ్చును; అ. 10.

రాజా స్నో హేరాయిలు వెంట్రుకలను పెంచును;

రాజా స్నో కస్తూరి సోపు, ఆరోగ్యము, అందము నిచ్చును.

స్థాపితము 1923. శ్రీరామజయం. టెలిగ్రాములు : "STARLO"

తాము దయచేసి దీనిని తమ బంధుమిత్రులకును, సరాఫ్ వ్యాపారులకును, సగలవర్తకులకును, విశ్వబ్రాహ్మణులకును తెలియజేయవలయునని ప్రార్థించుచున్నాను. తగ్గింపు ధరలు.

తమ విలాసములను వివరముగ వ్రాయవలయును

నెం. 1 ఇమిటేషన్ చక్రసాన ఎఱుపు.

బర్మాసైజు.	కారట్ సైజు.	వెల రు.	అ.	పై.
నాయకం		0	7	6
1, 11-16		0	7	6
2 బర్మా	7 కారట్ సైజు	0	8	0
3 ...	5, 3/4	0	9	0
4 ...	2 కారట్ 2 రతి	0	9	6
5 ...	2 1/2, 3	0	9	9
6 ...	3 1/2, 4	0	10	6
7 ...	4 1/2, 5	0	11	6
8 ...	5 1/2, 6	0	12	6
9, 10...	7, 8, 9... ...	0	13	6
	10, 12	0	15	6
కోడిఒక్కటికి ఎర్రరాళ్లుపన్న		1	2	0

రంగూన్ కమలములు.

సైజు.	1-వ రకం రు.	అ.	పై	3వ 'ఏ' రకం రు.	అ.	పై
1/2 రతినుంచి 3 రతుల్ వరకు రతి 1 కి	0	12	0	0	10	0
100 స్టోనులకు రతి 1-కి 2 1/2 మరియు 3	27	8	0	22	0	0
4, 5 ... స్టోనులకు	22	8	0	19	0	0
6, 7 ... ,,	19	8	0	16	0	0
8, 9, 10... ,,	16	8	0	13	8	0
11నుంచి 16వరకు ,,	14	8	0	12	0	0
17 ,, 20 ,, ,,	13	8	0	10	8	0
21 ,, 30 ,, ,,	11	8	0	8	8	0
31 ,, 100 ,, ,,	9	8	0	8	0	0

సరకులు వి. పి. పి. ద్వారా పంపబడును.

డిస్కౌంట్లుగాని, కమీషన్ గాని లేవు.

యస్. జె. సుబ్రహ్మణ్యశ్రేష్ఠి,
సరాఫ్ అండ్ జూయలర్, తిరుచినాపల్లి.

నోటిఫికేషన్

బళ్లారి మునిసిపాలిటీ

మునిసిపల్ అడ్డెలు, కాంట్రాక్టులు

1942-43 సంవత్సరమునకు సంబంధించిన 28 2-42 వ తేదీ ఉదయం 8 గంటలకు మునిసిపల్ ఆఫీసువద్ద బహిరంగముగా యేలం వేయబడును. వివరములకు కమీషనరునకు వ్రాసుకొనుడు.

మునిసిపల్ ఆఫీసు, బళ్లారి, 6-2-42 } కమీషనర్.

ప్రకటన

మద్రాసు గవర్నరుగారి యుద్ధనిధి సహాయార్థమై లాటరి

తెనాలి డివిజన్ యుద్ధకమిటివారిచే ఏర్పాటుచేయబడిన లాటరీ, 15-2-42 తేదీ పగలు 9 గంటలకు తెనాలి డివిజనల్ ఆఫీసరుగారిచే వారి ఆఫీసులో ప్రారంభింపబడును గాన అందరికి తెలియజేయడమైనది.

తెనాలి 9-2-42 } యం. వీరభద్రపిళ్లై, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు.

నిరుద్యోగసమస్య పరిష్కరింపబడినది

మంచి అభివృద్ధి, క్రమపరిపాలన, నిశ్చలమైన ధరావతులు, సమస్త సౌకర్యములుగల జీవితభీమా కంపెనికి ఆంధ్రదేశమందంతటా ముఖ్యకేంద్రములందు మంచి పలుకుబడిగల ఏజంట్లు కావలెను. సత్వర అభివృద్ధి, ధారాళమైన షర్తులు.

ది ట్రస్టు ఆఫ్ యిండియా ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
పూనా.

వివరములకు:—కె. వి. సుబ్బయ్య, చీఫ్ ఏజంటు
యస్. బి. నెం 38 రు. మున్సిపల్ మార్కెట్టు, బెజవాడ.

మీ భవిష్యతుకు

సుస్థిరత్వ మేర్పడును

మీ అంతరాత్మగాని, జ్యోతిషముగాని చేయలేనివని భీమా చేయగలదు. అగ్ని మొదలైన ప్రమాదములు ముందుగా చెప్పిరావు. అవి మీకు ఆకస్మికముగా సంభవించినపుడు మేము పరిహార మొసంగెదము. అగ్ని, మోటారుకార్ భీమాలకు 4241 నెంబరుకు ఫోనుచేయుడు లేదా మేనేజరుకు వ్రాసి వివరములు తెలిసికొనుడు.

యునైటెడ్ యిండియా ఫైర్ అండ్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
"యునైటెడ్ యిండియా లైఫ్ బిల్డింగ్"
మౌంట్ ప్లసెంట్, మద్రాసు.

ఫోన్ నెం. 4241. పో. బా. 1207.
Telegrams : "UNIGEN."

ఆంధ్రజిల్లాలకు ప్రధానయేజంట్లు :

బెజవాడ:
డి. కే. మూర్తి,
ఆఫ్రికన్ షాప్ బిల్డింగ్సు బెజవాడ.

ఏలూరు :
కొమ్మారెడ్డి సూర్యనారాయణ,
మునిసిపల్ బిల్డింగ్ రోడు, ఏలూరు.

త్రాగి ఆనందింపుడు

టోష్ టీ

ఇండియాలో శ్రేష్ఠమైన టీ

ఎ. టోష్ అండ్ సన్సు,
కలకత్తా అండ్ రంగూన్.



"అబలా-కల్పమ్" స్త్రీలవ్యాధులకు అత్యుత్తమమైన ఔషధము

ఎటువంటి దీర్ఘమయిన ముట్టుకుట్టును : కుసుమవ్యాధులను నివారిస్తుంది. ముట్టుకుట్టు నొప్పులకు, గుహ్యాంగములో అప్పుడప్పుడు వచ్చేనొప్పులకు, నడుములలో నొప్పులకు, తలదిమ్ములకు, ఇంకా స్త్రీలు బయటవున్నప్పుడు కలిగే అన్నివ్యాధులకున్నూ దివ్యౌషధము. గర్భస్రావములు కలగకుండా చేస్తుంది. కుసుమవ్యాధిని, నిస్సత్తువనూ, అతిగా బయటఉండడాన్నీ, నీళ్లాడిన తరువాత వచ్చే దౌర్బల్యాన్ని పోగొడుతుంది. వెల:—12 ఔన్సుల సీసా రు. 2—8—0.

బళ్లారి యేజంటు : పుల్లపంత్ రామచంద్రయ్యగారు, జమ్మామశీదు వీధి.

మద్రాసు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్. పో. బా. 151, మౌంట్ ప్లసెంట్, మద్రాసు.

అమ్మకము

సరిగా పనిచేయుచున్న 48+52 బి. హెచ్.పి. విల్సన్ కోల్డు స్టార్టింగ్, క్రూడాయిలు ఇంజను అమ్మకమునకు సిద్ధముగా వున్నది. వలయువారు: P N. Meenakshi Iyer, Batlagundu, via, Kodaikanal, S I.R.

నోటీసు

కడప డి॥ జడ్జి కోర్టులో
I. A No 182 of 41
I. P No. 142/36

పిటిషనరు :- (ఇన్‌సాల్వెంటు) ధర్మారెడ్డి పెద్ద సుబ్బయ్య.

రెస్పాండెంటు (క్రిడిటరు):- వంకదారి బాల వెంకటసుబ్బయ్య.

ఈ నెంబరులో పిటిషనరు తన తాలూకు యావదాస్తిని ఆఫీషియల్ రిసీవరుగారి వద్ద నుంచి తనకు రీవెస్టు (స్వాధీనం) చేయమని యీ కోర్టుకు పిటిషన్ దాఖలుచేసుకొని యున్నారు. సదరు పిటిషన్ 20-2-1942 తేదికి విచారణకు గాను వాయిదా వున్నది. ఆ సమయమై యెవరికైనా ఆక్షేపణ యున్నంతట పై తేదిన ఈ కోర్టువారి యెదుట హాజరై తెలుపుకొనేది.

జి. సుబ్బరావు,
పిటిషనరు వకీలు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే కంపెనీ, లిమిటెడ్.

రైల్వేబండ్లకు యిప్పటికే పని మిక్కుటముగా హెచ్చినది. ఇప్పటికంటె యెక్కువ ట్రాఫిక్‌ను తీసికొనిపోవలసిన పరిస్థితి త్వరలోనే సంభవించు సూచనలు గలవు.

ప్రాముఖ్య మివ్వవలసిన ఆహారపదార్థములు, తదితర అవసరమైన సరకులయొక్క రవాణాలకుగాను యెక్కువ గూడ్సు బండ్లను నడపవలసియుండును. వాటికి మార్గము నిరాటంకముగా నుండుటకుగాను ప్రయాణీకుల బండ్లరాకపోకలను తగ్గింపవలసి వచ్చును.

ఇట్టి అసౌకర్యమునకు కంపెనీవారు విచారించుచున్నారు. అయినను యెట్టి అసౌకర్యములు కలిగినను ప్రజలు ఉత్సాహముతో అంగీకరించెదరని నమ్ముచున్నారు.

ప్రయాణీకులు, యెంతో అవసరమైననే ప్రయాణము చేయుచు కంపెనీవారికి తోడ్పడగలరు.

మీరు ప్రయాణము చేయబోవుటకుముందు మిమ్ము మీరీప్రశ్న వేసుకొనుడు:—

"ఇది అవసరమా"

అవసరము కానిచో, ప్రయాణము మానుకొనుడు.

Even the youngsters appreciate the reliable MYERS

RUNNING WATER
YOUR FAMILY DESERVES IT

ఆ బాలగోపాలము చే ఆదరింపబడినవి

మైయర్సు పంపులే.

చేతి, ఎలెక్ట్రిక్, స్ప్రే పంపులు

బోరింగులకు, బావులకు తగినవి కలవు.

వివరములకు వ్రాయుడు.

వాటర్‌సప్లై స్పెషలిస్టుస్ లిమిటెడ్,
1/173, బ్రాడ్వే, :: మదరాస్

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

గత 70 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు :
బాంబే మ్యూచుయల్ బిల్డింగు,
ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు :

యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు :
378, చైనాబజారురోడ్, మదరాసు.

మహాసూర్యావర్తి

పైత్యరోగాలకు మంచిది

తు॥ 1-కి రు. 5.

ఆర్ల రసాయనశాల, ముక్త్యాల.

ఆంధ్రదేశ వార్తల

ధర్మవరము

ఫిబ్రవరి 9:—ఈనెల యారంభము నుండి యిచట సేల్‌టాక్స్ కార్యాలయము స్థాపింపబడినది. దీని కధికారిగ శ్రీ సి. శ్రీనివాసరావుగారు నియమింప బడినారు. (స్వ. వి.)

రాయదుర్గం

తెనాలి, ఫిబ్రవరి 9:— తెనాలి చినరావూరులో నిన్న రాత్రి హరిజనవాడలో ప్రమాదవశమున నిప్పంటుకొని సుమారు 10 యిండ్లు కాలిపోయినవి. (స్వ. వి.)

వెద్దాపురం

ఫిబ్రవరి 9:— నిన్న రాత్రి 12 గం॥ కు స్మాతుగా కోనేటి దరి అంకయ్యపేటలో ఒక తాటియాకుల యిల్లు అంటుకున్నది. ఆ పేటలోని యిళ్లు సుమారు 50 పూర్తిగా కాలిపోయినవి. పీటిలో చాలా భాగము దేవాంగుల యిళ్లు. (స్వ. వి.)

పాలకొండ

ఫిబ్రవరి 8:— పాలకొండ తాలూకా గుత్తావల్లి గ్రామమున సబ్బు శ్రీనివాస సత్యనారాయణగారి మనస్సు చంచలముగా నున్నదనెడు కారణమున వారి వద్దనున్న రికార్డు సంతయు అధికారులు వశపరచుకొని చికిత్సకొరకు హాస్పిటలునకు పంపిరి.

విజయనగరం

ఫిబ్రవరి 9:— శ్రీ చిద్భవానందేంద్ర సరస్వతీ స్వాములవారు శ్రీ నందూరి వెంకమ్మగారి కోవెలలో నిన్నటి నుండి భగవద్గీతపై పాఠ్యాంశముల నొసగుచున్నారు. (ఒ. వి.)

కంచర్లపాలెం

తెనాలి, ఫిబ్రవరి 9:— తెనాలి తాలూకా కంచర్లపాలెంలో తెనాలి ఫిర్కా అగ్రనైజరు శ్రీ చుక్కపల్లి వెంకట సత్యనారాయణ చౌదరిగారి అధ్యక్షతను ఆంధ్రసభ స్థాపింపబడెను. అధ్యక్షులు రాళ్ళపల్లి వల్లభరావు ప్రధాన కార్యదర్శి కడియాల హర్కుండెయులు గారు. (స్వ. వి.)

రాయిచూరు

ఫిబ్రవరి 8:— మొన్నటి దినం స్థానిక హండార్డు హైస్కూలు ప్రాత విద్యార్థుల సమావేశమై ప్రాత విద్యార్థి సంఘము స్థాపించిరి. డి. మాణిక్యరావుగారు అధ్యక్షులుగను రంగారావు దేశాయిగారు వుపాధ్యక్షులుగను ఆర్. జి. జోషీ బి. మాణిక్యశెట్టిగార్లు కార్యదర్శులుగను మార్తాండరావు రంజల్కరుగారు కోశాధికారిగను ఎన్నుకోబడిరి. (ఒ. వి.)

గూటాల

ఫిబ్రవరి 9:— స్థానిక ప్రముఖులు శ్రీ రావుసాహేబు ముడుంబ వెంకటరంగాచార్యులుగారు తమ తండ్రిగారి స్మారకముగ కొంతకాలముక్రింద శ్రీ తిరుమలానంద గ్రంథాలయమును స్థాపించి ఒక ఇల్లును నిర్మించిరి. ఈ గ్రంథాలయములో రేడియో సెట్టును గ్రామస్థులు కొంతచందాలు వసూలుచేయగా కొరతబడిన మొత్తమును శ్రీ వెంకటరంగాచార్యులుగా రొసగి రేడియో సెట్టును తెప్పించిరి. (ఒ. వి.)

ఎలమంచిలి

ఫిబ్రవరి 9 — ఇచ్చట న్యాయవాదిగా నున్న శ్రీ గుంటూరు వెంకటసుబ్బారావుగారు జనవరి 1వ తేదీ నుండి తమ వృత్తి నుండి విరమించుకొనిరి. వీరి గౌరవార్థము నిన్నటి దినము బార్ ఎసోసియేషను వారు ఘనమగు విందొసగిరి.

ఇప్పుడు వీరు అనుదినము దివ్యజ్ఞాన వ్యాప్తికి కృషిసలుపుచు, పురాణ కాలక్షేపము చేయుచున్నారు. (స్వ. వి.)

శ్రీకాకుళం

ఫిబ్రవరి 9:— మాయ్యగు ఎలిమెంటరీ గర్ల్‌స్కూలులోని మ్యూనిసిపల్ యెలిమెంటరీ స్కూలులోని ఉపాధ్యాయులు సమావేశమై 1942 సం॥రమునకు పై సంఘమునకు వురిటి రామమూర్తిగార్ని అధ్యక్షులుగను, జె సుబ్బారావుగారిని కార్యదర్శిగను, యమ్. సీతారామయ్యగారిని కోశాధికారిగను యెన్నుకొనిరి.

ఫిబ్రవరి 8: స్థానిక మునిసిపల్ హైస్కూలు [illegible] విద్యార్థులు శ్రీ సుగు సిల్లి [illegible] పులుగాకి హెడ్మాస్టరు [illegible] శ్రీ నాయుడు సుబ్బారావు నాయుడు గారి [illegible] (ఒ. వి.)

గుంటూరుజిల్లా గ్రంథాలయములు

ప్రభుత్వపు గ్రాంటులు

తెనాలి, ఫిబ్రవరి 9:— గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షులు ఇట్లు వ్రాయుచున్నారు:—

గుంటూరుజిల్లాలో ఈ క్రింది గ్రంథాలయములకు గవర్నమెంటు గ్రాంటు యిచ్చిరి ఆయా గ్రంథాలయములవారు ప్రభుత్వము వారిచ్చిన గ్రాంటుకు రెట్టి పుస్తకములు జాబితాలు వెంటనే తయారుచేసి జిల్లాబోర్డువారి ద్వారా జిల్లా విద్యాశాఖాధికారికి పంపి ఆయన అనుమతిపొంది పుస్తకములు వెంటనేకొని వౌచర్లు జిల్లాబోర్డువారికి చూపి మార్చి నెలాఖరులోగా గ్రాంటు జిల్లాబోర్డు అధ్యక్షునినుండి తీసికొనగలరు మార్చి తరువాత గ్రాంటు యివ్వరు.

గ్రాంటుల వివరములు

పేటపాలెం రూ 400 ఖాజీపాలెం రూ 200 చీరాల రూ. 100 కనగాల రూ. 150 ధూళిపూడి రు. 150 పెదపులివర్రు రు. 100 నూడవల్లి రు 100 కావూరు రు 100 భట్టిప్రోలు రు 50 కారుమూరు రు 100 అమృతలూరు రు 100 దుగ్గిరాల రు 100 సంగంజాగర్లమూడి రు 150 పేరకలపూడి రు 100 వామనగుంటపాలెం రు 100 పెదపాలెం రు 50 పూచిపూడి రు 50 తూములూరు రు 50 కారంపూడి రు 100 బొల్లుకలు రు 100 పెదకొత్తపల్లి రు 100 కనుపర్రు రు 100.

వినుకొండ తాలూకా ఆంధ్రసభ

వినుకొండ, ఫిబ్రవరి 9:— ది 8-2-42 తేదిన శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శ్రీ శ్రీగిరిరాజు రంగారావుగారి యాజమాన్యమున ఒకసభ సమావేశమైనది శ్రీ శ్రీగిరిరాజు రంగారావుగార్ని తాలూకా ఆంధ్రసభకు అధ్యక్షులుగను, తురిమెళ్ల సీతారామయ్యగార్ని కార్యదర్శిగను, రాదలొండ కృష్ణమూర్తి, వారణాసి వెంకటపుల్లయ్య, గుడివాడ వెంకటేశ్వర్లుగార్లను, కార్యనిర్వాహకసభ్యులుగను ఏర్పరచుకొనుటకు తీర్మానించడమైనది. (స్వ. వి.)

నిడదవోలు

ఫిబ్రవరి 9:— ఇటు చెన్నపట్టణమునుంచీ అటు కలకత్తావుంచీ ప్రత్యేక రైలు బండ్లు మీదనూ, తదితర రైళ్లమీదనూ వస్తూ వున్న బర్మా రఫ్యూజీలకు మొన్నటిరోజున 200 మందికి నిన్నటిరోజున 400 మందికి, నేడు 200 మందికీ, సమస్త వర్ణములవారికిని నిడదవోలు పంచాయతీబోర్డు ప్రెసిడెంటు జనాబ్ మస్జీ ఫకీర్ మహమ్మదు సాహేబుగారు ఉచిత భోజనసదుపాయము చేశారు. ప్రతి దినము వస్తూండు శరణార్థులకు భోజనములు పెట్టించుటకు తగిన ఏర్పాట్లు చేయుచున్నారు (స్వ. వి.)

రాజమహేంద్రవరం

ఫిబ్రవరి 9:— శ్రీ లలితగాన పారిజాత మిరకళాశాల అష్టమ వార్షికోత్సవము నిన్న సాయంకాలము శ్రీ విక్రమదేవు హాలులో శ్రీ పైడా వెంకట నారాయణగారి అధ్యక్షతక్రింద జరుపబడుచుగా జరిగెను. సంగీతము, ప్రవచనము, భరతనాట్యముతో సభ ముగిసెను. ఈ సంస్థ పక్షరాలగు శ్రీమతి బొల్లాప్రగడ వెంకటచలమమ్మగారి కార్యదీక్షవలన యీసంస్థ నానాటికి అభివృద్ధి చెందుచున్నది.

శ్రీ॥శ్రీ॥ రావుబహద్దరు కందుకూరి వీరేశలింగంపంతులుగారిచే స్థాపింపబడిన హితకారిణీసమాజముయొక్క కార్యనిర్వాహక వర్గసభ నిన్నసాయంకాలము వీరేశలింగం హైస్కూలులో శ్రీ కనపర్తి శ్రీరాములుగారి అధ్యక్షతక్రింద జరిగెను. సమాజకార్యదర్శిగా శ్రీ పెద్దాడ సుందరశివరావుగారిని ఎన్నుకొనిరి. కార్యదర్శిపదవికి శ్రీ సుందరశివరావుగారు ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

గుమ్మలూరు

ఫిబ్రవరి 9:— 8వ తేదీని నర్సాపురం తాలూకా గుమ్మలూరు గ్రామములో, గ్రామ వాస్తవ్యులచే సుమారు ఆరువేల రూపాయలు వెచ్చించి నూతనముగా కట్టించిన పాథమికోన్నత పాఠశాల గృహప్రవేశ మహోత్సవము, పశ్చిమ గోదావరిజిల్లా విద్యాధికారులైన శ్రీ వేమూరి విశ్వనాథ శర్మగారు జరిపిరి పశ్చిమ గోదావరి జిల్లా బోర్డు అధ్యక్షులైన శ్రీ డాక్టర్ ముల్పూరి రంగయ్య చౌదరిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరుపబడినది. తదుపరి నూతన భవనము మీద శ్రీ మోతే నారాయణరావు జమీందారుగారిచే జాతీయ పతాకోత్సవమున్నూ, శ్రీ చెరుకుపల్లి నరసింహము పంతులుగారిచే నూతనభవనములో గాంధిగారి పటమున్నూ, బహిరంగపరుపబడినవి. పక్షాన శ్రీ పద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు, ఇతరులు హాజరైరి. (ఒ. వి.)

కాశీ విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషను

ఇట్టి పరీక్షనే ఆంధ్రవిశ్వవిద్యాలయం జరుపవలెను

శ్రీ బాపినీడుగారి సూచన

మద్రాసు, ఫిబ్రవరి 10:— శ్రీమాగంటి బాపినీడుగారిట్లు వ్రాయుచున్నారు:—

కాశీ విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషన్ పరీక్షకు ఆంధ్రదేశమునుండి అనేకమంది విద్యార్థులు, విద్యార్థినులు ప్రతి సంవత్సరము ప్రయివేటుగా వందలకొలది వెళ్తారు. ఈసంవత్సరమున్న, రెండు మూడు వందలమందికి తక్కువగాకుండా విద్యార్థులు, విద్యార్థినులు పరీక్షకు హాజరు కానున్నారు. ఈపరీక్షకు దాదాపు వీరికి మొత్తమునిమీద లక్షరూపాయలకు పైగా ఖర్చగును. ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు గూడ యిట్టి పరీక్ష నేర్పరచి ఈ ధనప్రవాహము నరికట్టుట ఉచితము, ఈ విషయము ఆంధ్రవిశ్వవిద్యాలయాధికారులకు కొందరికి చెప్పియుంటిని.

ఇది ఇట్లుండ ఇప్పుడు రైళ్లలో ప్రయాణముచేయుట కష్టతరముగా నున్నది. మిలిటరీవాళ్లతో రైళ్లు నిండియున్నవి. యుద్ధము వల్ల పీడ ఎప్పుడు జరుగునో, ఎట్లు జరుగునో ఊహించుటకు వీలులేకున్నది. చాలామంది అధ్యర్థుల తలిదండ్రులు దూరప్రాంతములనుండి పిల్లల పంపుటకు భయపడుతున్నారు. కాశీ విశ్వవిద్యాలయమువారు ఈ క్లిష్టస్థితిలో మద్రాసులోనో, బెజవాడలోనో, వాల్తేరులోనో ఈ పరీక్షా కేంద్రము ఏర్పరచిన బాగుండును. శ్రీమతి దుర్గాబాయమ్మగారు ఈ విషయమే పత్రికలో వ్రాసినారు. నేను ఒక ఈ పరీక్షార్థిని గార్డియనుగా ఈ విషయము వ్రాయుచు కేంద్రము తెలుగువాడులో ఏ విశ్వవిద్యాలయమున్న తావునలో ఏర్పరచమని, సిండికేటువారికి వ్రాసినాను. పైసుఖాన్వసలరుగానున్న శ్రీ రాధాకృష్ణగారికి తంతి నిచ్చితిని. ఆక్స్‌ఫర్డు, కేంబ్రిడ్జి, విశ్వవిద్యాలయమువారు యిండియాలో పరీక్షలు తమ విద్యాలయమువి జరుపుచుండ, మన విశ్వవిద్యాలయములు, మనదేశమున వివిధప్రాంతముల కేంద్రముల నేర్పరచలేకుండుట పరితాపకరము. అధ్యర్థులు, వ్యయప్రయాసలతో అతిదూరము పోకుండా ఆంధ్రజిల్లాలలో కేంద్రముండుట అవసరము. అధ్యర్థులకు సంబంధించినవారు, వారి తలిదండ్రులు ఆందోళనచేసి, పైసుఖాన్వసలరుగారికి తంతులు పంపి. కేంద్రము నేర్పరచునట్లు చూడగోరుచున్నాను.

నంద్యాల మునిసిపలు సంఘ సమావేశం

నంద్యాల, ఫిబ్రవరి 8:— నంద్యాల పురపాలక సంఘ ప్రత్యేక సమావేశము శ్రీయుత యెలిశెట్టి కొండయ్యశెట్టిగారి అధ్యక్షతను నిన్నటిసాయంత్రమున జరిగెను. స్థానిక మునిసిపల్ మహమ్మదన్ మిడిల్ స్కూలునందు వచ్చేసంవత్సరమునుండి 4వ ఫారంను ప్రారంభించుటకున్నూ, ఉర్దూ భాషలో పాఠములు బోధించుటకున్నూ తీర్మానించిరి.

ఈ మునిసిపాలిటియందు కర్బూజ బొస్తా, పట్టిమిరపకాయలు, బెల్లం, పత్తిగింజలు, ధాన్యము, నూలు, అమ్మకము జేయునట్టియు, వీటినిలవ యుంచునట్టియు, యెరువు తయారు జేయునట్టియు వ్యాపారులపైనను, మంగలి సాధులపైనను పన్ను విధించదగునని కమీషనరుగారు గావించియుండిన సూచనను కొన్నిలుగారు అంగీకరించలేదు. (స్వ. వి.)

రేలంగి ప్రాంతములకు ఎలక్ట్రికు సప్లయి

రేలంగి, ఫిబ్రవరి 9:— గవర్నమెంటు ఎలక్ట్రిక్ డిపార్టుమెంటువారు అత్తిలి, రేలంగి, పేర్వూరు, తణుకు, గ్రామములలో చాలా చురుకుగా స్తంభాలు పాతి, తీగెలువేయుచున్నారు. జూన్ నెలాఖరుకు లైట్లు వెలిగించెదరని తెలియుచున్నది. అత్తిలిలో కట్టుచున్న పవర్ హౌస్‌కు అవసరమగు, యంత్రసామాగ్రి వచ్చినది. (స్వ. వి.)

రేలంగి తాలూకాలో నీటి యెద్దడి

రేలంగి, ఫిబ్రవరి 9:— ఈ తాలూకాలో రెండవపంటకు నీరు సప్లయి చాలా తక్కువగా యున్నది పూడ్చివచేలు నీరుతేలు భూమిన దుంతీసి వరి మొక్కలు పూర్తిగా ఎండి కొనుగులైనవి. దీనికి కారణం, గామా కు నీరుసప్లయిచేయు విషయమై అధికారులు యిచ్చిన ఆజ్ఞలే (స్వ. వి.)

మహాశివరాత్రి

వ్రతాచరణవిధానము, ఫలము

విద్వాన్ కావ్యతీర్థ మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి

శివరాత్రి ప్రతిసంవత్సరము మాఘమాసములో కృష్ణపక్షమున అర్ధరాత్రవ్యాపకమైన చతుర్దశితిథియందు వచ్చును. ఈ విషయము (వ్రతచూడామణి, నిర్ణయసింధువులనుబట్టి).

శ్లో॥ అర్ధరాత్రయుతా యత్ర మాఘకృష్ణ చతుర్దశీ, శివరాత్రివ్రతం తత్ర సోస్మేధ ఫలం లభేత్.

అని చెప్పబడినది. శివుడు నేటి యర్ధరాత్రికాలమున కోటిసూర్యప్రభలతో లింగాకారమున నుద్భవించుటచే నీదినమునకు శివరాత్రియని పేరువచ్చెను ఈవిషయము.

శ్లో. మాఘకృష్ణచతుర్దశ్యా మాదిదేవో మహానిశి, శివలింగతయోద్భూతః కోటిసూర్యసమప్రభః.

అని యీశానసంహితలో జెప్పబడినది ఈదినము పరమశివుడు లింగాకారమున నుద్భవించిన దినమగుటచే శివప్రీతికరమైన పవిత్రదినము. నేటిదినమున పగలుపవాసమును—, రాత్రి జాగరణమును—, శివలింగార్చనయు నవశ్యకర్తవ్యము లని.

శ్లో. రాత్రౌ జాగరణం యస్మాత్తస్మాత్తాం సముపోషయేత్, అనియు.

శ్లో. శివరాత్రివ్రతం తత్రకుర్యా జ్జాగరణం తథా.

అనియు జెప్పబడినది. మఱియు నేను శివలింగపూజయొనర్చుట అనంతఫలదాయకమని లింగపురాణములో

శ్లో. ఫాల్గునస్య చతుర్దశ్యాం కృష్ణపక్షే సమాహితః, కృత్తివాసేశ్వరం లింగ మర్చయంతి శివం శుభే, తే యాంతి పరమం స్థానం సదాశివ మనామయమ్ ।

అని శివరాత్రినాడు (పూర్ణిమాంత మాసగణనముతో విట ఫాల్గున కృష్ణచతుర్దశి యని చెప్పబడిన దని తెలియవలయును.) శివలింగమును బూజించినవారు నిరతిశయానందమైన శివసాయుజ్యము నందుచున్నా రని చెప్పబడినది. మఱియు శివరాత్రినాడుపవాస జాగరణ శివపూజాదుపకమైన శివరాత్రి వ్రతము ననుష్ఠింపవలయు ననియు, అట్లొనరించిన దాన గలుగు ఫలముతో సాటి మఱేదియు లేదనియు నాగరఖండములో నిట్లు చెప్పబడినది.

శివరాత్రి వ్రత ఫలం

శ్లో. మాఘమాసే కృష్ణపక్షే అమాయుక్తా చతుర్దశీ, శివరాత్రి స్తు సాక్షేయా స్వయ్యక్తత్తమోత్తమా, దాన్యైర్యజ్ఞైస్తపోభిశ్చ వ్రతైశ్చ వివిధైరపి, నతీర్థై స్సద్భవే త్పుణ్యం శివరాత్రి వ్రతం పరమ్

అనగా శివరాత్రివ్రతమే యుత్తమోత్తమమైనదనియు, ఎన్ని దానములుచేసినను, ఎన్ని యజ్ఞము లొనరించినను, ఎన్ని తపము లాచరించినను, ఎన్ని వ్రతము లనుష్ఠించినను, ఎన్ని తీర్థములు సేవించినను శివరాత్రివ్రతము నాచరించినదాన నయ్యెడు పుణ్యమును బోలదనియు, జెప్పబడినది. శివరాత్రి దినమున నుపవాస జాగరణ పూజాదులు తెలిసిజరుగనీ తెలియకజరుగనీ మోక్షదాయకమే యని.

శ్లో. శివరాత్రి సమం నాస్తి వ్రతం నాముత్తమం వ్రతమ్ । అజ్ఞానాద్ జ్ఞానతో వాపి కృత్వా మోక్షమవాప్నుయాత్.

అని స్కాందపురాణములో చెప్పబడినది. శివరాత్రినాడు బుద్ధిపూర్వకముగా గాకపోయినను, ఏకారణముచేత నేని బలవంతముగానైనను ఉపవాసము, జాగరణము, శివపూజ ఘటించెనేనియు.

శ్లో. ఉపవాసప్రభావేన బలాదపి చ జాగరాత్. శివరాత్రే స్తథా తస్యాం లింగస్యాపి ప్రపూజయా. అక్షయాన్ లభతే కామాన్ శివసాయుజ్య మాప్నుయాత్

అని అక్షయములై మనోరథములు సిద్ధించుటకు, శివసాయుజ్యము లభించుటకు గల దని నాగరఖండములో శివరాత్రి మాహాత్మ్యము చెల్లడింపబడినది.

ఈ ప్రకారము శివరాత్రి వ్రతాచరణమువలన గలిగెడి ఫలమును జెప్పు శాస్త్రము తదనాచరణమువలన గలిగెడి యనర్థమునుగూడ నిట్లు చెప్పుచున్నది.

అనాచరణమువల్ల కలుగుఅనర్థం

శ్లో. శివరాత్రివ్రతం యస్తు నకుర్యా దనపోషితః, కోటిజన్మసు కీట స్స్యా త్పతేత్యంధే తమస్యపి.

అనగా శివరాత్రినాడుపవసించి శివరాత్రివ్రత మనుష్ఠింపకపోయినచో కోటిజన్మము పురుగై పుట్టునదియు, అంధతామిస్రమను నరకములో బడియుండుననియు, ఆనాడు భోజనము చేసినచో

శ్లో. శివరాత్రౌ తు యో భుంక్తే శ్వాభవే ల్లక్షజన్మసు.

అని లక్షజన్మములలో కుక్కయై పుట్టుననియు నాగరఖండములోనే చెప్పబడినది ఈ విషయమే స్కాందపురాణములో గూడ నిట్లు చెప్పబడినది.

శ్లో॥ శివరాత్రివ్రతం కృత్వా శివలోకే మహీయతే, వ్రతం పరతరం నాస్తి శివరాత్రిపరాపరా, నపూజయంతి భక్త్యేశం రుద్రం త్రిభువనేశ్వరం. జన్తుజన్మ సహస్రేషు యుజ్యతే నాత్ర సంశయః.

అని, అనగా శివరాత్రి వ్రతము చేసినచో శివసాలోక్యము గలుగుచున్నదనియు, శివరాత్రివ్రత మన్ని వ్రతములలోను నుత్తమోత్తమ మనియును, ఈనాడు భక్తితో శివపూజ చేయనివారు నరకజన్మములలో బసువులుగా బుట్టుదురనియు చెప్పబడినది.

అభిషేక పూజాదులు

"అభిషేక ప్రియశ్శివః" అని శివునకు అభిషేకము, బిల్వార్చన ముఖ్యములు. భక్తి విలాసమనంతముఖములు గలక నుత్సాహ - శక్తుడున్న కొలది మహాన్యాసపూర్వకైకాదశ రుద్రాభిషేకము, కోటి బిల్వార్చన, లక్ష బిల్వార్చన, సహస్రనామార్చన మొదలుగా నాచరించుటగలదు. అదమపక్షము సకృదావృత్తి రుద్రాభిషేకమైన నాచరించుట విశేషము.

పారణ

శివరాత్రి యుపవాసము గడచిన మఱునాడు పారణ చేయవలయును. శివరాత్రి పారణకును ననంత ఫలము చెప్పబడినది

శ్లో. బ్రహ్మాండోదర మధ్యేతు యాని తీర్థాని సంతివై, సంస్థితాని భవం తీహ భూతాయాం పారణేకృతే,

అని బ్రహ్మాండములో నన్ని తీర్థములన్నియు శివరాత్రి పారణజేయబడగా నచట సన్నిహితములై యుండునని స్కాందపురాణ వచనము.

శివరాత్రి పుణ్యకాలమున నుపవాసమున్నవారు చాలవఱకు మఱునాడు పారణ కెవరినైనా నొక యతిథిని బిలుచుకొనకుండ భుజింపరు. ఇతర దినములలో నెట్లున్నను ఆనాడు, అందులో నుపవాసమున్న మీదట ఫలనుపడినతనవఱకరి శాపోశనము జేసికొని భుజింపవలెననియే యఖిలపీఠురు. కాన నీశ్వరప్రీతిగా జేయబడునపు డుపవాసాదులకేమి, పారణకేమి యంతఫలము గలుగునాయని సందేహింప నక్కఱలేదు.

శాస్త్రము విధి నిషేధములతో గర్తవ్యాకర్తవ్యముల నుపదేశించి యొట్లయిననేమి 'భగవంతు డొకడు సేవ్యుడున్నాడు, మనము సేవకులము' అనెడి యాసిక్యభావమును గలిగించి, తద్విశ్వాసముతో ప్రవృత్తి శీలునికి దించి, ఐహికములైన ఐహికములనే నమ్ముకొని చెడిపోకుండ, భగవత్సేవ, పరోపకారము పరమార్థములుగా నయుభయములతో రాజశాసనమువలె శాసించుచున్నది కనుక శాస్త్రవిశ్వాసమున జెడిపోవుట యెప్పటికిని ఉండబోదు.

శివరాత్రివ్రత కథ

శివరాత్రి వ్రతాచరణమువలన భగవదనుగ్రహపాత్రులైనవా రెందఱో యైతిహాసిక పురుషులున్నట్లు పురాణములలో వినుచున్నారము. బుద్ధిపూర్వకముగా భక్తిశ్రద్ధలతో నాచరించిన వారివిషయం ప్రత్యేకించి చెప్పనక్కఱలేకుండా నైమిత్తికముగా ఘటించినవారికే మోక్షము లభించినదరుచు గనీ సర్వ ధర్మము శివరాత్రి వ్రతకథలో నిట్లు చెప్పబడినది.

ఒక బోయవాడొక శివరాత్రినాడు తాను సాహుకారుల కీయ్యవలసియున్న ద్రవ్యమునకుగా వారిచే శివాలయముకడ గాచుకొని యుండునట్లు నియుక్తుడై పగలంతయే మాహారము లేక రాత్రి వేటాడబోయి ఆ రాత్రి యంతయు వేర్పఱుగా మేల్కొని గనబడిన యిట్టిని లేళ్లను అవిగోరినట్లుగా శపథము చేయించుకొని మరునాడు తనదగ్గరకు వచ్చునట్లుగా పనిచేసి మరునాడవి మాటతప్పకుండ దన యొద్దకు రాగా నాటి పగలదర్శనము చేసినందునను రాత్రి జాగారము జరిగినందునను తాను మాటు బెట్టుకొని యున్నచోట శివలింగముండి మాటునకై మారేడుకొమ్మలే విరచి మిగిలినవి పారవేయగా అవి పోయి యా శివలింగము మీద బడుటవలనను నాడజ్ఞాతముగా నేనియు నతనికి శివరాత్రి వ్రతఫలము దక్కెను గాన వెంటనే శివదూత లాతనిని విమానములో శివలోకమునకు తీసుకొని పోయిరని యితిహాసము చెప్పబడినది.

కనుక కన్న బిడ్డల వంటి లోకుల నద్ధరించు తలంపుతో శాస్త్రము నేక విధములుగా హితబోధ యొనర్చుచున్నది. కనుక శాస్త్రమును నమ్మిచేసిన దాన నెన్నటికిని కుతియుండదు. ఇట్టి శాస్త్ర విశ్వాసము చేతనేగదా యీనాటికేనియు మన కర్మభూమిలో శివరాత్రి నాడు శివక్షేత్రములలో జరుగు మహావైభవములను మనము ప్రత్యక్షముగా జూచుచున్నారము. ఈనాడెంత పాడువడిన గుడియేనియు అభిషేకాదులు లేకుండ నుండునది యుండదని నొక్కి చెప్పవచ్చును. అన్ని దినములకంటె నెట్టి వైలక్షణ్యము గూడ లేని యీనాడన్ని దేశములలోను నింత యాస్తిక్యము కనబడుచున్న దనగా దానిని ప్రసాదించినది శాస్త్రమే గాక మరొకటి యేమగును? కనుక శ్రేయస్కాములకు శాస్త్ర విశ్వాస మతిక్రమణీయము గాదు.

ఈ సంవత్సరము 13-2-42 శుక్రవారము మహాశివరాత్రి గనుక యెల్లరును భగవత్సేవ చేసి కృతార్థులు కాగలందులకు వేడికోలు.

శివస్వరూపం

శివరాత్రి మాహాత్మ్యం

శ్రీ 'సుబ్రహ్మణ్యం'

శివరాత్రి దేవదేవుడగు మహాదేవుని కత్యంతప్రియమగు పుణ్యదినము. ఆనాడు శివభక్తిపరులగు ఆస్తికులందును హరివాసములు గావించియు, పుణ్యతీర్థములను సేవించియు, రాత్రియంతయు జాగరణలుచేసియు, నిరంతరము శివనామస్మరణము గావించియు ధన్యులగుచున్నారు. ఇట్టి మహాపుణ్యదినమున శివతత్త్వమునుగూర్చి విచారణ గావించుట అత్యంత సమంజసమై యుండగలదు.

శివుడు కేవలము నిర్గుణపరబ్రహ్మము. అచలుడు, సనాతనుడు నై యొప్పుచున్నవాడు. 'అశబ్దం, అస్పర్శం, నాంతఃప్రజ్ఞం, నబహిఃప్రజ్ఞం' ఇత్యాది నేతినేతి వాక్యగమ్యుడు. 'శాంతము, శివము'నని ఉపనిషత్తు చెప్పుచునే యున్నది.

అవికారియు, స్థాణువు, జ్ఞానస్వరూపియు నగు నీ శివతత్త్వమును వేదాంతులన్నియు సహస్రముఖముల గానము చేయుచున్నను శివతత్త్వమునకును ఈశ్వరతత్త్వమునకును గల విభేదము ఉపనిషత్తులందు గానవచ్చుచున్నది. ఈ ఉపనిషత్తు నవగరించి, పరబ్రహ్మము నిరుపాధికుడు, తురీయుడు, శాంతము, శివమునగు నీదురీయతత్త్వమే ప్రాజ్ఞుడగు ఈశ్వరతత్త్వముగాను, సమష్టిసూక్ష్మోపాధికుడగు హిరణ్యగర్భుడుగాను, స్థూలప్రపంచోపాధికుడగు విరాట్టుగాను విరాట్టుచున్నాడు. అనగా నిర్గుణుడు వాడే, సగుణుడు వాడే తత్త్వ మొక్కటియేకదా! తురీయము 'అమాత్ర, అవ్యవహార్య, ప్రపంచోపశమము, శివము, అద్వైతము' అని వర్ణింపబడియున్నది. ఈశ్వరతత్త్వ వర్ణనము జూడుడు. 'ఏషసర్వేశ్వర, ఏషసర్వజ్ఞ, ఏషోంతర్యామి, ఏషయోనిః సర్వస్య ప్రభవాప్యయౌహి భూతానాం.' విష్ణువు సర్వవ్యాపి, సర్వజ్ఞుడు, ప్రపంచసృష్టిస్థితిలయకారుడు. శివుడు స్థాణువు, అచలుడు.

ఈ నిర్గుణతత్త్వమును హైమవతి ఇంద్రుని కెరింగించిన విషయము కేనోపనిషత్తులో కలదు. దేవతలు ఇంద్రుని జూచి, 'ఆ మహాభూత మెట్టిదో కనుగొనుమా' అని యడుగగా, ఇంద్రుడు సరియే అని ఆ మహాభూతముకడకు పరువిడెను. ఇంద్రుని జూచి ఆ మహాభూతము మాయమయ్యెను. 'సతస్మిన్నేవాకాశే స్త్రియమాజగామ బహుశోభమాన ముమాంహైమవతీం తాంహోవాచ కిమేతద్యక్షమితి సా బ్రహ్మేతి హోవాచ॥ అనగా బ్రహ్మవిద్యాస్వరూపిణియగు ఉమాదేవి కనబడెను అంత దేవేంద్రుడు దేవినింగాంచి, 'హైమవతీ! ఇదివరకు గనబడిన మహాభూతమెయ్యది' అని యడిగెను. ఆ మహాభూతము పరబ్రహ్మమని పార్వతీదేవి ఇంద్రునితో జెప్పెను.

వేదాంత ప్రతిపాదితుడును, కేవల నిర్గుణుడును, అనాద్యాత్మసగోచరుడు నగు శివుడు భక్తానుగ్రహార్థమై సగుణుడయ్యెను.

శివునిసగుణరూప మెట్టిది? మహావిచిత్రమైనది. సైరాగ్యబోధకెంతయు ననుగుణమైనది. విష్ణువుసగల పీతాంబరములు, శంఖచక్రాయుధములు, మహాలక్ష్మి, శివునకు లేవు. శివుని ఆకారము మహాసుందరమైనది. ఆతని మేను శుద్ధస్ఫటికసంకాశమైనది. మాయారక్తిమ దానికి సుంతేని యంటలేదు. శివునిచేవ మెట్టిది? "భస్మాస్థిస్థస్మృకపాల జటాధరుడుం బరేతభూతచరుడు, పిశాచయుక్తుడు"నగు వాడు శివుడు. మరియు నతడెట్టివాడు 'వృషభము వాహనము. ఖట్వాంగము, పరశు ఆయుధములు. వ్యాఘ్రచర్మము వస్త్రము. భస్మము అంగరాగము. సర్పములు సొగసైనలంకారములు. మానవకపాలము పాత్ర. సకలజగము కుటుంబము. శివుడు చంద్రోద్భాసిత శేఖరుడు, స్మరహరుడు, గంగాధరుడు, ప్రపంచమంతటికి సౌఖ్యమొసంగువాడు. శివుడు ప్రపంచమను నీ నాటకరంగమున నాట్యమాడు నటరాజు.

సమస్తలోకనురువగు ఆత్మకు నటరాజస్వరూపము బాహ్యచిహ్నము. శబ్దబ్రహ్మమకనిచేతియందలి ఢక్క. అతనిపార్శ్వమందున్న లేడి మనస్సు. స్వయముగా తాను చంపిన వ్యాఘ్రచర్మమును శివుడు ధరించుచున్నాడు. అనగా మహాశివుడు అహంకారమును పూర్తిగా చంపివేసియున్నాడు. తలమీద శివుడు గంగను, అనగా చిచ్ఛక్తి ధరించుచున్నాడు. మాయను అతడు పూర్తిగా నాశమునుచేసియున్నాడు. మహాశ్మశానమందు ఆయన నాట్యము చేయుచున్నాడు. అనగా నామరూపములు, గుణములు పర్వమునాశమైనచోట ఆయన చిత్స్వరూపముగా నున్నాడు. అహంకారమును మాయను సంపూర్ణముగా నాశమునుచేసి శుద్ధనిర్గుణ తత్త్వమును పొందవలెనని ఈ శివస్వరూపము మనకు బోధించుచున్నది.

శివుడు త్రిణయనుడు. త్రిపురహరుడు. అనగా జ్ఞానస్వరూపి. స్థూల, సూక్ష్మ, కారణ శరీరములను దహించినవాడు. మన్మథుని నాశముచేసినవాడు.

శివుడు భిక్షుకుడైనను, శివుడు కపాలియైనను, శ్మశానవాసియైనను భక్తులకు సకలశుభములు కోరికనురూపముగా నొసంగువాడు. శివుని ఆసంగరుగా నెవ్వరు సుతలంపరు.

శివుడు దక్షాధ్వరధ్వంసి. దక్షుని కథవలన మనము తెలిసికొనదగిన నీతియేమి? పరమేశ్వరుడు సర్వకర్మలకు ఫలమును చెప్పెడి ప్రభువని తెలిసికొనజాలక దురహంకారముకలవాడై, సకలదేవతలలోను ఈశ్వరుడగు శంకరు నవమానించి, దక్షప్రజాపతి యజ్ఞముచేయబూనినందున శివుడు దక్షాధ్వరమును ధ్వంసముగావించెను. కనుక యజమాని శ్రద్ధాభక్తులతో, సమస్తకర్మములను ఈశ్వరార్పణముగా చేయవలెనని యర్థము.

నిర్గుణము సగుణము శివుడే స్థాణుతత్త్వమును, శివునిగాను, వ్యాపకతత్త్వమును విష్ణువుగాను వేదాంతులు తెలిసికొనుచున్నారు. ఈతత్త్వములకు వైషమ్యము లేదు. శివుని విశ్వతోకారముగాం

దేశము నాది అనుభావము ఏర్పడవలెను

అప్పుడే భారతీయుడు సంపూర్ణ త్యాగము ప్రకటింపగలడు

ప్రొద్దుటూరులో శ్రీ రాజగోపాలాచారి ప్రసంగం

ప్రభుత్వం పన్నులను విధించుచున్నది గాని మద్యపాన నిషేధవిధానాన్ని వ్యాపింపజేయుట లేదు

మద్రాసు ప్రభుత్వ వైఖరిని రాజగోపాలాచారిగారు నిరసించుట

[మా విలేఖరులవద్దనుండి]

ప్రొద్దటూరు

ఫిబ్రవరి 10:— మద్రాసు మాజీ ప్రధాన మంత్రి శ్రీ సి. రాజగోపాలాచారి గారును పార్లమెంటరీ ప్రధానకార్యదర్శిగా నుండిన శ్రీ ఎ. కాశీశ్వరరావు గారును, బళ్లారి శ్రీ టి. సుబ్రహ్మణ్యం గారును నిన్నటి దినము మధ్యాహ్నము 12 గంటల కీయూరికి విజయముచేసిరి. వారిని యెల్లట్ల స్టేషన్‌లోనే మునిసిపల్ ఛేర్మన్ శ్రీ తొప్పరపు సుబ్బయ్యశెట్టిగారును శ్రీ కె. కోటిరెడ్డి గారును శ్రీ జి. మధ్వమని రావుగారును కలుసుకొనిరి. గ్రామము ప్రవేశించు చుండగనే శ్రీ కన్యకాపరమేశ్వరి యాలయము వద్ద ఆర్యవైశ్యసంఘంవారు పుష్పమాలలచే సన్మానించిరి.

జహ్వారు చేతిపనుల సంఘం

సాయంకాలము 3 గంటలకు జహ్వారు తిపనుల యుత్పత్తిసంఘ-భవనమున కాంగ్రెసువర్కర్లతో సంభాషించిరి. మహాత్మా గాంధీగారి ఛాయాపటమును, జహ్వాలాల నెహ్రూగారి ఛాయాపటమును శ్రీ॥ శ్రీ॥ వి. వసంతరావుగారి ఛాయాపటమును బహిర్గతి మొనర్చిరి.

జహ్వారు చేతిపనుల యుత్పత్తిసంఘ యొక్క స్థాపనము అరిజేయు కృషినిగురించి శ్రీ జి. మధ్వమునిరావుగారు నివేదిక సమర్పించిరి. అందలి వర్కర్లను ప్రసంగించుచు రాజగోపాలాచారిగారు రుపన్యసించిరి.

మునిసిపలు సన్మానము

సాయంత్రము 4 గంటలకు మునిసిపలు భవనమందు మునిసిపల్ కౌన్సిలువారి తరపున శ్రీ రాజగోపాలాచారికిని, శ్రీ యె. కాశీశ్వరరావుగారికిని సన్మానపత్రములు సమర్పింపబడెను. ఆచారిగారు యింగ్లీషులో నుపన్యసించగా శ్రీ టి. సుబ్రహ్మణ్యంగారు తర్జుమా చేసిరి

రాజగోపాలాచారిగారి ప్రసంగము

మీరిచ్చిన సన్మానమునకును, నపాహారవిందునకును మిక్కిలి కృతజ్ఞుడను ఇప్పుడు మేము జేయు పర్యటనలో ఒక ముఖ్యమైన సమస్యనుగురించియున్నది. మున్సిపాల్టీ పరిపాలనములను పరిశీలించి మా మంత్రి పదవిలో చేసిన కార్యములను పరీక్షించుటకై వచ్చియుండలేదు. మీతో మాట్లాడి మీ అభిప్రాయములను కనుగొనుటకై వచ్చియున్నాను. ప్రస్తుతము మన స్వతంత్రమునకై బ్రిటిష్ వారితో సాగించుపోరాటమెట్టిది అను సమస్య ముఖ్యమైనది. నేను సందర్శించిన గ్రామములందలి ప్రజలు నా అభిప్రాయముతో నేకీభవించుచున్నారు. చిన్న మునిసిపాల్టియైనను మీరజేసే సౌకర్యములు గలిగియుండుట గర్వింపవలసిన విషయము. మీకాన్సిలరుకును, కమిషనరుకును, మునిసిపల్ ఉద్యోగియులకును మంచి యైకమత్యము గలదని మిమ్ములనుచూచి నేను గ్రహింపగలిగియున్నాను. అందరును మిక్కిలి యుత్సాహముతో పనిజేయుచుండినందే గాని మునిసిపల్ వ్యవహారములు సంతృప్తిగరజరుగనేరవు.

ఎన్నుకోబడిన అధికారులు

ప్రతి దేశమందును యెన్నుకొనబడిన అధికారులపై గౌరవ మెక్కువ. మన మెన్నుకొన్న అధికారిగ్రంథ సంతోషముగా పని చేయుగలము. నేను యెన్నుకొనబడినవారిచే పనులందు నియమింపబడువారికు నుత్సాహముగా నుండును. ఎచ్చటి యదో గడ్డుని చేతనో నియమింపబడిన అధికారియుత్తరువులకు సేవజేయుట కొంతకష్టమని భావింపవచ్చును. మునిసిపలు కమిషనర్లు యెన్నుకొనబడిన చేర్మెన్‌లప్రకారము పనిజేయుట శ్రేయస్కరమైనదిగా నుండవలయును. ఇప్పుడు గాక నియమించుఅధికారి వేగు, నెమ్మదిగా పేరు. అందువలన కొంత అభిప్రాయభేదము లేర్పడుచుండును. చేర్మెన్లును, కౌన్సిలర్లు కమిషనరును సవతితల్లి పుత్రునివలెగాక దత్తపుత్రునివలె అభిమానింపవలయును. స్వంతకుమారునికొంత నిర్లక్ష్యముగా జూచుకొనవచ్చునుగాని స్వీకారపుత్రుని మిక్కిలి అభిమానముతో జూచుకొనవలయును. పన్నువసూళ్లు, ఆక్రమణలు మొదలగు కష్టమగు పనులన్నియు కమిషనరుపై వేసి కౌన్సిలరు పన్నులు తగ్గించుట, ఆపిళ్లు అంగీకరించుట మొదలగు పనులుమాత్రము పెట్టుకొని పొరులకు మంచిగా నుండుచుండ కమిషనరు కూడ నిష్ఠురముగ పనులు చేసినా కౌన్సిలరుపైనేయును. ఇట్లు నిష్ఠురముగ పనిచేసి పెట్టినదో వేసి మంచిగా ప్రతివారు నుండజూచును. అట్లుగాక కౌన్సిలర్లు, చేర్మెన్, మునిసిపల్ యుద్యోగియు నందరొక కుటుంబమువలె వర్తించి పురసౌభాగ్యమునకై పాటుపడవలయును.

ముసలివాళ్ల గచ్చాట్లు

ఇప్పుడు పూర్వమునకంటె ప్రజోపయోగకరమగు కార్యములు జేయుటకు సౌకర్యము లధికముగా నున్నవి నన్ను చేర్మెనుగా నెన్నుకొన్నయెడల పూర్వమునకంటె యెక్కువ మంచిపనులను జేయగలను. వాని మీరీపని కర్తలుగారు ప్రధానిగా నుండు మంత్రులు. అచ్చటికి పోయిన మీరు గాంధీప్రధానికంటె అఖిలభారత ప్రధాని గావలయునని యందురు. అచ్చటికి వెళ్లినచో మీరు ఋషులు గావలయునందురు. ఋషులకుటకు మరణమే శరణ్యము. ఇది ముసలివారి యవస్థ గనుక వృద్ధులగుకొలది మనము కార్యభారము యువకులపై వేయవలయును. సదా మన మే అధికారములో నుండవలయునని ఆశింపరాదు. యువకులను తాము సర్వజ్ఞుల మనుకొనక వృద్ధులవద్ద శిక్షణ పొందుట నేర్చుకొనవలయును.

శ్రీ కాశీశ్వరరావుగారు

మిమ్మట శ్రీ కాశీశ్వరరావుగారు మాట్లాడుచు తాము బెజవాడ యాగ్యత్వము డెట్లు అయినది. వారు ఛేర్మెన్‌గా నుండి ప్రజోపయోగకార్యముల నెట్లు నెరవేర్చినది విపులముగా తెల్పిరి.

మునిసిపాల్టీవారి తరపున ఛేర్మెన్ గారు కృతజ్ఞతా నమస్కారములు సమర్పించిరి

బహిరంగసభ

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10:— శ్రీ రాజగోపాలాచారిగారు ముసాఫిరుఖానాదగ్గర బహిరంగసభలో నిన్నటి సాయంత్రము 5 గంటలనుండి 6-30 గంటలవరకు గంటన్నరోపన్యాస మొసగిరి. వారి రెండ్రోజులు నుపన్యసించుచుండగా శ్రీ కాశీశ్వరరావుగారు ఆంధ్రమున తెలుపుచుండిరి.

భారతదేశపు అంగబలము

శ్రీ రాజగోపాలాచారిగారిట్లు నెల్పిరి:— హిందూదేశములో సుమారు 40 కోట్ల జనసంఖ్య గలదు. ఈమనుష్యబలమును బట్టి మనము గర్వింపవలయును. ఈబలమును చూచి ఆ నేకులు ఆ సూయపడుచున్నారు. సంతానని రోధము జేయవలయునను నిమిత్తమై వారికు శ్రీ పురుషులందరి చిహ్నాలు జేయుచు సంతానమును బడయవలయును అన్నదానికి కష్టములు వచ్చినను సహింపవచ్చును గాని జనసంఖ్య తగ్గించిన అనేక జేశారిష్టములు వచ్చును. ఇటీవలి అంకబలమున్నను ఆంగ్లేయులు దీనిని సద్వినియోగపరచుకొనలేదు. ఒక పెట్టెనిండుగా బంగారునాణెములు గలవాడు రాళ్లపై మూతవేసి, ఇతరులను అన్నమునకై అర్థించిన నెంత హాస్యాస్పదమో సర్వసంపదలతో తులతూగు విశాల భారతఖండము, 40 కోట్ల జనసంఖ్య అధీనమునందుంచుకొని, చర్చిల్ ప్రధాని అమెరికావారిని యుద్ధసహాయ మపేక్షించిన అంతహాస్యాస్పదముగనున్నది. అయితే అమెరికావారు మర్యాదజూపి సహాయముచేయుచున్నారు. నేను రూస్వెల్టుస్థానమున నున్న మీ భారతీయుల నేల యుపయోగింపకూడదని యడిగియుందును.

స్వాతంత్ర్య దేశముల అభివృద్ధి

ఒకప్రక్కతుర్కీ స్వతంత్రరాజ్యముగ నిలిచి పరికింపుడు. 20 కోట్ల జనసంఖ్య గల అమెరికా కొంతకాలములో అపైశ్వర్యములతో తులకూచును, నాకాబలము పైబలముతో బలవంతమైనదేశ మెవరి జపాన్ దేశము 50 సంవత్సరములలో 9 కోట్ల జనసంఖ్యతో ప్రాచ్యులను పోటీ నిన్నివిషయములందు నిచ్చియున్నది. దీని కంతకు కారణ మేమందురు, మన పాలకులు జనులలో విజ్ఞానము జెడజల్లి సర్వతోముఖముగా ప్రజల నందరిని యభివృద్ధికి దెచ్చియున్నారు

ఇండియాపట్ల బ్రిటనువైఖరి

అంగ్లేయుల మెంటులారు భారతీయులపట్ల నొక గొప్ప పొరపాటు చేసియున్నారు. 150 సంవత్సరములకుపైగా భారతదేశమును పాలించినను సర్వతోముఖముగా ప్రజల నభివృద్ధికి జేయలేదు. పార్లమెంటు, వారి ధర్మమును నిర్వర్తించలేదు. 40 కోట్ల జనసంఖ్య బలవంతులై యుండెను, జర్మనీగారు, జపానుగారు, ప్రపంచమంతటా దెత్తిరిగినను యెదిరించి గెలుపొందుశక్తి అందరికులు కుంపలేనది అట్టి సదవకాశమును పోగొట్టుకొని యున్నారు. 40 కోట్ల జనులను తమ యధీనముక్రింద సర్వకాలము నుంచుకొని రక్షింపగలమని గర్వించియుండిరి. ఈ యుద్ధమువల్ల యేజాతి ఆజాతిని జయించుచున్నదో గాని మనలో ఒక జాతి రక్షింపజాలదని తెలియుచున్నది.

వైశాల్యము

దేశము నాది యను అభిమానము స్వాధీనతాభావమున పుట్టవలయును యుద్ధమునకు యెంతటివారికిని గుండెలు రక్తకన్నీరు చిందించుట అంతత్యాగము జేయుట కేవలదేశాభిమానము జనింపవలయునో ఊహింపుడు. 5 సంవత్సరములనుండి వైశాల్యమెంత దేశాభిమానముతో పోరాడుచున్నారో చూడుడు. ఆయుధములు లేవు, సాధనములు లేవు. అయినను నవీనసాధనములను బాంబులవర్షమునుకురిపించు జపానును ధైర్యముతో నడ్డగించుచున్నారు.

భారతీయులు పరతంత్రులు

ఇక భారతీయుల వైపు చూడుడు. దేశము మాదియను భావము లేదు. భారతీయులు స్వతంత్రులుగారు, పరతంత్రులు. భూమి కొలుదార్లవలె యున్నారు. భూమికి స్వంత స్వామిగానున్న, యెకరువు వేసి సత్తువగా జేసికొనగలడు. ఈనీతినే కాంగ్రెసు బ్రిటిషువారికి తెలుపుచున్నది. భారతదేశము స్వతంత్రదేశముగా ప్రకటింపుము. ఆయుధములు లేకున్నను ప్రాణములనైనను ఒడ్డి పోరాడగలమని ముక్తకంఠముతో తెల్పినను బ్రిటిషువారిచెవుల కెక్కుటలేదు. వారికు కష్టములు వారిని యీ నీతి గ్రహింపనిచ్చుటలేదు. విలువగల బంగారు జేబుగడియారమువలె ఇండియాను వారు జేబులో నుంచుకొని యున్నారు. కొంతకాలు మలంకారముగా నుండెను. ఆగడియారమునకు



చైతన్యశక్తి వచ్చి నన్ను వదలివేయునని అనుకుచున్నది. వదలివేసిన తన సొత్తు పారిపోవునని బ్రిటిషువారు భయపడుచున్నారు. అయితే జేబులో చెయ్యి వేసిన యిప్పుడు కొరుకుచున్నది. బ్రిటిషువారు జేబులోనుండి తనకు సహాయము జేయుమని అడుగుచున్నారు. జేబులో బంధింపబడిన గడియారమెట్లు సహాయము చేయగలదు?

పూర్వపు తప్పులను మరల చేయకూడదు

పూర్వము ప్రజలు నవాబులను హిందూ రాజులను వదలి వ్యాపారార్థము వచ్చిన బ్రిటిషువారి నాశ్రయించినందుల కట్టిగుణము వచ్చియున్నది. కనుక మనమిప్పుడు బ్రిటిషువారిని వదలి యేజర్మనీనో జపానునో యాశ్రయింపము. పూర్వపు పొరపాటు ఇక జరుగదు మన విజ్ఞానము మనభ్యుదయము భాగ్యము బ్రిటిషువారి స్వార్థానే నలంబనలయినవి. దీనివల్ల బ్రిటిషువారి అధికారము కోరుటలేదు. వారిని స్వతంత్ర్యమిమ్మని కోరుచున్నాము.

సింగపూరు రంగూను లోని మనవారు ఇచ్చటికి యుద్ధమువల్ల పరుగెత్తి రాగలరు యుద్ధము ముదాసుకు వ్యాపించిన మన మెచ్చటికి పారగలము? అందువలన మనము భీతిజెందక సైకమత్యముతో శత్రువు వచ్చినను పారిపోక తమతమ గ్రామములలోనే గడుపుటకు జేయవలయును. ఇదియే కాంగ్రెసు సందేశము. ఇటు గ్రామములు బలపడుటకు లైన ప్రభుత్వ మేదియైనను స్వాధీనమైనను మన మాస్థగతమునను, మన తీర్మానము పెద్దలందరు కలిసి భాగ్యాలోచనలోను నిర్ణయించినారు. దీని ప్రచారము చేయుచున్నాము ఈ సందర్భమున యుద్ధ నిమిత్తము కలుగు నిషేధచట్టము నుపయోగించి తీర్మానములను పరిపాలనకు వ్యాపింపజేయుటలేదు.

పన్నులున్నవిగాని నిషేధచట్టము వ్యాపించలేదు

కాంగ్రెసుపార్టీయైన ఈ శాసనము వదలాలంటారు కాని ఇంతవరకు పోలేదు. ఇంతేకాదు ఇతర [illegible] నీచట [illegible] అత్తగా [illegible] మద్రాసు [illegible] కలిసి భాగ్యాలోచనలోను [illegible] నున్నారు. దీని [illegible] యున్నాము ఈ సందర్భమున యుద్ధ [illegible] ముందు యోచింపక వాయసంచేసిన తీర్మానముల నమలపరింపరాదు.

కొందరు యెట్టి మనస్తత్వులోనక్కడ బ్రిటిషువారికు సహాయము చేయుచున్నారు. ఈ విషయమై నా [illegible] యున్నారు దీని [illegible] నున్నారు. కాడికి కట్టి [illegible] మిక్కిలి జేకొనుచు [illegible] 4 మెట్లు [illegible] నిపస్తు [illegible] 15 [illegible] యను భావ [illegible] యుపన్యాస [illegible].

పైస్కూలు విద్యార్థులకు హింసోపదేశము

పైస్కూలు విద్యార్థుల సన్మానమునకు ప్రత్యుత్తర మిచ్చుచు ఇట్లు చెప్పిరి:— విద్యార్థులు వారి విద్యార్థిదశలో రాజకీయములతో సంబంధము పెట్టుకొనరాదు. విద్య పూర్తియైనతర్వాత రాజకీయములలో వారు వానిలో ప్రవేశింపవచ్చును. ఉపాధ్యాయి యెంతపెద్దవైనను గుడ్డుకి పుట్టుయున్నది. విద్యార్థులు అట్లే ఆ దశలో నున్నను రాజకీయములలో ప్రవేశింపవచ్చు నందరి యభిప్రాయము. పక్షిదశలో కి వచ్చిన తర్వాత యెగరవచ్చును అండ [illegible] యుత్పన్నమైన పగిలిపోవును. ఈ ధర్మము [illegible] విద్యార్థులగ్రహింపవలయునని నా ఆశయము.

రాజమండ్రిలో

రాజమండ్రి, ఫిబ్రవరి 10:— ఈ దినము శ్రీ రాజగోపాలాచారి గారు మిత్రబృందముతోగూడ ఉదయము కడకు నుండి రాజమండ్రిపుర విచ్చేసిరి. కాంగ్రెసు కమిటి కార్యదర్శి శ్రీ వి. ఆర్. సత్యనారాయణ, శ్రీ పంజులపట్టాభిరామరెడ్డి (జిల్లా బోర్డు ఉపాధ్యక్షుడు) శ్రీ నాగభరణము వేంకటసుబ్బారెడ్డిగారు మున్నగు ప్రముఖులు పురజనులతోగూడి రైల్వేస్టేషనువద్దకు వారి వెదురుకొనిరి.

బహిరంగసభలో శ్రీ పట్టాభి రామరెడ్డి గారు విజ్ఞాపిత్రమును జదివి శ్రీ రాజగోపాలాచారి గారికర్పించిరి.

రాజగోపాలాచారిగారి ప్రసంగము

శ్రీ రాజగోపాలాచారి గారు ప్రత్యుత్తరమిచ్చుచు ఇట్లు పల్కిరి:

మీరు నాకు స్వాగతమిచ్చినందు కెంతయు సంతోషించుచున్నాను. నాకు తెలుగెక్కువగ రాదు. నా మాతృభాష అరవము. ఇంగ్లీషులో మాటలాడుచున్నంతమాత్రమున ఇంగ్లీషువాడనని తలంపకుడు.

మద్యపాన నిషేధము

మీరు మద్యపాన నిషేధచట్టము శాసనమగునని పత్రికలయందు దెల్పితిరి. నిషేధచట్టము శాసనించి గవర్నమెంటుకు కదలితినని కొందరనుకొందురు. ఈ చట్టము మనులపరచుటకు ప్రభుత్వమువారి శ్రద్ధ యవసరము లేదు. పోలీసుల నిర్బంధముగూడ నక్కరలేదు ప్రతియొక్క ప్రతివాడు తల్లులు బిడ్డలుగూడ ఈ నిషేధచట్టము నమలపరచుటకు బూనుకొనవలెను. నేను చెప్పునది బూటకము కాదు. నిజమని గ్రహింపుడు.

రహస్యముగా మద్యము తయారు చేసి త్రాగుట పోర్జరీలు త్రాగుట, అబద్ధపు సాక్ష్యము చెప్పుట వలెనే ఒక బ్రాహ్మణుడు దొంగతనముగా మాంసము తినినయెంత తప్పో అంతతప్పే దొంగసారాయి త్రాగుటవలన గూడ నని తలంపుడు.

కాని, కొందరు కాంగ్రెసుమిత్రులు చేప్పగలిగిన నిషేధచట్టము ఇప్పటి ప్రభుత్వమువారు తొలగింపరా? అందురు. అందెట్లున్నను ఎవరు! ఒకడు గుడికట్టించిన దానిని రాత్రి యందు కొందరువచ్చి పడగొట్టినవిధముగ నుండును.

ప్రస్తుత పరిపాలకులవైఖరి

ఇప్పుడు, అధికారమితగుల చేతిలో నున్నది. మేము మంత్రులమగుదుము శాసించిన యీ శాసనము పదలివేసి వచ్చునపుడు వారి కప్పగించితిమి. ఎవ్వనియు తల్లి బిడ్డను అత్తవారింట వదలి వచ్చునపుడామె మనస్సెట్లుండును? మా మనస్సట్లుండెను. అత్తగారింటిపై శ్రద్ధలేకున్నను భర్తకయిన శ్రద్ధ కలదోయని. అట్లే ప్రభుత్వమున కాపట్టము శ్రద్ధలేకున్నను ప్రజలకుండి తీరును (ప్రభుత్వము అత్త-భర్త-ప్రజలు. కోడలు చట్టము.)

నాకు మాత్ర మీచట్టమునందు మిక్కిలి విశ్వాసము కలదు. ఏలనగా! ఇది బీదలకు మిక్కిలి యుపయుక్తము. ప్రాత ఇజారాదార్లు మాత్రము మరలకట్టి త్రాగవచ్చునని నెడి శాసనము పుట్టిన బాధపడుదునని తలంతురు. కారణ మేమన వారి కితర వృత్తులందు వారికు ననుకూలముగ ద్రవ్యము లభించుటలేదు.

పన్నులున్నవిగాని నిషేధచట్టము వ్యాపించలేదు

కాంగ్రెసుపార్టీయైన ఈ శాసనము [illegible] కాని ఇంతవరకు పోలేదు. ఇంతేకాదు ఇతర [illegible] నీచట [illegible] అత్తగా [illegible] మద్రాసు [illegible] కలిసి భాగ్యాలోచనలోను [illegible] నున్నారు. దీని [illegible] యున్నాము ఈ సందర్భమున యుద్ధ [illegible] ముందు యోచింపక వాయసంచేసిన తీర్మానముల నమలపరింపరాదు.

కొందరు యెట్టి మనస్తత్వులోనక్కడ బ్రిటిషువారికు సహాయము చేయుచున్నారు. ఈ విషయమై నా [illegible] యున్నారు దీని [illegible] నున్నారు. కాడికి కట్టి [illegible] మిక్కిలి జేకొనుచు [illegible] 4 మెట్లు [illegible] నిపస్తు [illegible] 15 [illegible] యను భావ [illegible] యుపన్యాస [illegible].

గంటల పంచాంగం

శ్రీవృష నం॥ మాఘ బ॥ ద్వాదశి
1942 నం॥ ఫిబ్రవరి 12 గురువారం
సూ॥ ద్వా రా 8 40 పూషా రా 12-42
వర్జ్యం ప 11-11 మొ 12-41 కు
బ॥ త్రయోదశి ఫిబ్రవరి13శుక్రవారం
సూ॥ త్ర సా 6-41ఉషా రా 11 26వర్జ్యం
ఉ 8-16 మొ 9-47 కు మహాశివరాత్రి

ఆంధ్రపత్రిక

1942 నం॥ ఫిబ్రవరి 11-వ తేదీ బుధవారము

మార్పు లేదు!

ఈ దేశమున మోటారుబండ్ల పరిశ్రమను నెలకొల్పుకొనుటకు ఒకవైపున దేశీయపారిశ్రామికులకు సౌకర్యముల నిరాకరిస్తూ మరియొక వైపున అమెరికను కంపెనీకి అట్టి సౌకర్యముల నొసగుటలో భారత ప్రభుత్వము వారి వైఖరి నేటికిని యెంత విపరీతముగ నున్నదో, ‘చంపు హీరాచందుగా రిపుడు వెల్లడించిన వివరములవలన, మరింత స్పష్టమగుచున్నది తాము నెలకొల్పదలచిన మోటారు పరిశ్రమకు ప్రభుత్వమువారు ఇతరసహాయము చేసినా చేయకపోయినా, తాము నిర్మించు మోటారుబండ్లను సైనిక శాఖకొరకు కొనుటకైనా అంగీకరింపవలసిన దని, హీరాచందు ప్రభృతులు రెండువత్సరములక్రింద అడిగి యుండిరి ప్రభుత్వమువారు దానికి గూడ నిరాకరించుచు, సైనికశాఖ యం దదివరకే రెండురకముల బండ్లను వాడుచుంటి మనియు, వాని కితోడు మరియొక క్రొత్త రకమును చేర్చుదో, చిక్కు లధికమగు ననియు అపుడు సమాధాన మొసగిరి కాని, ఇపుడు, ఆ రెండును గాక, మరి రెండు క్రొత్తరకముల బండ్లను విదేశీయ కంపెనీ నుండి కొనుచుండిరి. దేశీయపరిశ్రమ పేరు చెప్పగనే వారికి కనుపించిన చిక్కులు, ఈ విదేశీయ కంపెనీ ప్రవేశించిన తోడనే, ఎక్కడకు పోయెనో విచిత్రముగ నున్నది.

వెనుకటి భారతప్రభుత్వవైఖరి ఆవిధముగ నుండుటయం దాశ్చర్యము లేదు. అపుడు కేంద్రప్రభుత్వము బ్రిటిషు అధికారవర్గపు చేతు లందున్నది బ్రిటిషుప్రభుత్వపు యుత్తరువుల శిరసావహించి అమలుజరుపుట వారు తమ ధర్మముగ పరిగణించుచుండిరి ఇపుడు, రాజప్రతిపత్తి కార్యవర్గమున అత్యధిక సంఖ్యాకమగుస్థానము లు భారతీయుల కొసగబడెననియు, కనుక, భారతప్రభుత్వ మిక భారతీయ ప్రజాభిప్రాయానుసారమే వ్యవహరించుచుండుననియు బ్రిటిషు అధికారులు ప్రపంచమునకు చాటుచున్నారు. అది యెంతనిరాధార మైనదో, మోటారుపరిశ్రమ యెడల నేటి ప్రభుత్వపు వైఖరివలన నష్టపడగలదు దేశీయగు మోటారు పరిశ్రమను ప్రోత్సహించు విషయము, కొత్తకార్యవర్గము వారి యెదుటకుగూడ దేబడెననియు, కాని దానివలన ప్రభుత్వ నిశ్చయమునం దెట్టి మార్పును గలుగ లేదనియు వాపోదుగారు దెలుపుచున్నారు ఇటీవల నెలకొల్పబడిన దేశరక్షణ సలహాసంఘము నెదుటకు గూడ ఈ విషయము దేబడెను కాని, ఆ సంఘ మందలి భారతీయ సభ్యులు, ప్రభుత్వవైఖరిని మార్చ జాలకపోయిరి బ్రిటిషు ప్రభుత్వము అనుమతింపక పోవుటయే యిందుకు కారణమై యుండు నని వేరుగ చెప్ప నక్కర లేదు భారత ప్రభుత్వకార్య సంఘమున వ్యక్తులు మారవచ్చును సభ్యులసంఖ్యలు మారవచ్చును కేంద్రప్రభుత్వ కార్యవర్గ సభ్యత్వములు, కేవ మొంత అలంకారప్రాయములో దెలియుట కింతకంటె నిదర్శనములు గావలెనా?

హిందూ ధర్మాదాయము

హిందూధర్మాదాయముల పరిపాలనను గురించి, బోర్డువారి వివరము ప్రకటించిన వివేదిక, ఇదివరకు కంటె కొంతఆశావహముగనున్నది బోర్డువారి ఉత్తరువు పై న్యాయస్థానములయందు దాఖ చేయబడి దావాలసంఖ్య చాలవరకు తగ్గినది బోర్డునకు రావలసిన కంట్రిబ్యూషనులు ఇదివరకుకంటె అధికముగనే వసూ లైనవి 1940-41 సంవత్సరారంభమున రు 3,39,944 లగుజస్తుబాకీలు నిలువ యుండెను పత్సరాంతమునకు నిలువ బాకీలు మొత్తము రు 2,84,002 లకు మించియుండలేదు దీనినిబట్టి ధర్మాదాయముల బోర్డు క్రమముగా, ప్రజల సహకారమును పొందుచున్న దని భావింపవచ్చును.

కాని, ఈ బోర్డు రాష్ట్రమునందలి ధర్మాదాయముల సక్రమమగు స్థితియం దుంచవలెననిన యెడల ప్రస్తుత మమలునందున్న శాసనమును చాలవరకు సవరించి బోర్డునకు నిజమగు అధికారమును కల్పించు టవసరము ఈ నివేదికయందు బోర్డు అధ్యక్షుడు సూచించినటుల “తమ ఉత్తరువులను అమలు జరుపుకొనుటకు, బోర్డువారికి స్వంత అధికారములు లేవు, ప్రతివిషయమునకును న్యాయస్థానమునకు పోవలసియున్నది. ధర్మాదాయములను ఇంతవరకును స్వప్రయోజనమునకు వినియోగించుకొనుచున్న వ్యక్తులు, బోర్డు ఉత్తరువులను అమలుజరుగకుండ జూచుటకు, తమకుగల అవకాశముల నన్నిటి ఉపయోగించుకొనుట సహజము రాష్ట్రమునందలి, వేలకొలది ధర్మాదాయము లింకను బోర్డువారి అజమాయిషీనుండి తప్పించుకొనుచుండుటకు, ధర్మాదాయములబోర్డునకు తగినంత అధికారము లేకపోవుటయే కారణము అందుచే కాంగ్రెసువారు మంత్రివర్గములం దున్నపుడు ధర్మాదాయముల శాసనమును సవరించుటకుద్దేశించిరి. కాని అది కార్యరూపమును చాలక్రపూర్వమే వారు రాజీనామాల నొసగవలసివచ్చెను

ప్రస్తుత చట్టముక్రింద నైనను, బోర్డువారు ధర్మాదాయముల పరిపాలనను చక్కబరచుటకు చేయగల పని చాల గలదు అందులో మొదటిది ఈ సంస్థల ఆదాయవ్యయములు సరిగ తణిఖీచేయించుటకు 1000 లకు తక్కువ ఆదాయముగల సంస్థలకు లెక్కల తణిఖీ అక్కర లేదని బోర్డువారు భావించినటుల దెలియుచున్నది. అట్లగుచో గ్రామములయందలి దేవాలయముల లో చాల భాగ మాతణిఖీ నిత్తిపించుకొనవచ్చును ఇంతకంటె తక్కువ ఆదాయములుగల పంచాయితీలకు లెక్కల తణిఖీ జరుగుచుండగా, ధర్మాదాయముల నేమి మినహాయించవలెనో తెలియకున్నది. బోర్డువారు, న్యయభారమునకు వెరచియున్నచో, ఈ పనిని లోకులు ఫండు ఆడిటరులకు అప్పగించవచ్చును. అటులగాక లెక్కల తణిఖీ పూర్తిగ వదలివేసినచో ఆ ధర్మాదాయముల పై బోర్డువారి అజమాయిషీ కేవలము నామమాత్రమగును.

వ్యాఖ్యలు-విమర్శలు

—(శ)—

బొంబాయి ‘టైమ్సు ఆఫ్ ఇండియా’ పత్రికకూ, సి రాజగోపాలాచారిగారికీ జరిగిన వాద ప్రతివాదాల్లో ‘టైమ్సు’ తన అజ్ఞానాన్ని బయటపెట్టుకోక తప్పింది కాదు. బర్మా, సింగపూరుల్లో యుద్ధం జరుగుతున్నప్పటికీ, భారతీయుల ‘ఫర్వానహీ’ అనే చిత్తవృత్తినే కన్పరుస్తున్నారంటూ, ఇందుకు కాంగ్రెసువారిని ఇట్లా ఆక్షేపిస్తున్నది

“జపాను బెంగాలువైన దండెత్తి రావడం బ్రిటిషు సామ్రాజ్యతత్వానికి గొడ్డలిపెట్టు వినట్లయితే—బ్రిటిషుసామ్రాజ్యతత్వం ఇలాంటి వాటి నిగవరలో గడిచి బ్రతికింది, దీన్నికూడా గడిచి మనగలుగుతుంది—భారతీయులకు జపానుదాడి చావుబ్రతుకుల సమస్యకాదా? కాంగ్రెసు ఇందుకు ఏమిసమాధానం యిస్తుంది?”

* * *

భారతీయులకు ‘టైమ్సు’ పత్రిక ఏ ‘ఫర్వానహీ’ చిత్తవృత్తి నైతే అంటగట్ట చూస్తున్నదో అదే మనోవైఖరిని ‘టైమ్సు’ తన మాటల్లో వెయ్యిరెట్లు ప్రకటించడం లేదా? భారతీయులనహకారం పొందకుండా బ్రిటిషుప్రభుత్వం యుద్ధంలో గెలిచేదెట్లా? భారతదేశాన్ని శత్రువులకు దక్కనిస్తే బ్రిటిషుసామ్రాజ్యంనిలిచేదెట్లా? భారత ప్రజల సహకారం లేందే యుద్ధం గెలవగల మని అనుకోటం గానీ, సామ్రాజ్యాన్ని నిలుపుకోగల మనుకోటం గానీ అంతులేని అజ్ఞానం కదూ? అందుచేత ‘టైమ్సు’ పత్రికకు కాంగ్రెసు ప్రతిస్పందనుగురించి అంత అనుతాపమే వుంటే, భారత ప్రజలయొక్క సహకారం పొందటానికి తన కర్తవ్యం నెరవేర్చవలసిందని బ్రిటనుకుసలహా యివ్వటం సముచితం. ఇక, భారతీయుల విషయమా? భారతీయులకు బ్రిటిషు దాస్యం ఎంత దుర్భరమో, అంతకంటే దుస్సహమైనది జపాను ఆక్రమణ గానీ, జర్మనీ ఆధిపత్యం గానీ భారతదేశానికి కావలసింది స్వతంత్రమే గాని ఎవ్వడి కిందా పారతంత్ర్యం కాదు

* * *

తనసాటి పత్రిక ‘స్టేట్సుమన్’కు తోచినంతమాత్రమైనా ‘టైమ్సు’కు తట్టకపోవడ విచారకరం కాదూ? భారతీయులకు రణోత్సాహం కలిగేందుకు బ్రిటను ముందు తన ధర్మం నిర్వర్తించాలి అంటూ ‘స్టేట్సుమన్’ ఇట్లా సింది.

“నిజమే మనం భారత ప్రజలకు ఇవ్వగలిగింది ఏమీ లేకపోయినట్టయితే మన గుడారాలు ఎత్తివేసి మన మీ దేశం ఖాళీచేసి పోవడం మంచిది.”

* * *

కాంగ్రెసు బహిష్కారంతో భారతశాసనసభ ప్రజాప్రాతినిధ్య స్వరూపం యావత్తూ కోల్పోయి, కేవలప్రదర్శనశాలగా తయారైంది ఇలాంటి సభలో ఏతీర్మానం ఆమోదింపబడినా, ఏతీర్మానం నిరాకరింపబడినా దానికి విలువ సున్నా అందుచేత శ్రీ జోషీగారు ఉపపాదించదలచిన ‘జాతీయప్రభుత్వ స్థాపన’ తీర్మానం ఆదినుంచీ మా కేమంత వుత్సాహం కలిగించలేదు ఈ తీర్మానం సభలో చర్చకు వస్తుందనగానే ఒకవంక ముస్లింలీగువారూ, మరొకవంక ఐరోపియను సభ్యులూ తమ తమ సవరణలతో తయారైనారు ఈ నానాగోత్రీకులతో జోషీగారి తీర్మానం కుక్కుటకిన యిస్తరికాక తప్పదు అందుచేత ఈ పరిస్థితుల్లో శ్రీ జోషీగారు తమతీర్మానాన్ని ఉపపాదించకుండా వూరుకోవడమే వుత్తమంగా తోస్తుంది జోషిగారు ఇందుకే సుముఖులుగా వున్నట్టు తెలుస్తుంది మేలు

* * *

ఒక్కొకప్పుడు కీడులో మేలు కలుగుతూ వుంటుంది యుద్ధంలో దేశానికి కీడు యేముంటుంది? దాగి దర్మాన ఇండియామీది కాంగ్రెసుప్రత్యక్షంగా యుద్ధంరాలేదు కాని యుద్ధభయంవల్ల కలకత్తా నగరవాసులకు భిక్షుకభయం తగ్గింది ఇకమీదట కలకత్తానగరవీధుల్లో బిచ్చ మెత్తే వాళ్లుచిచ్చులవిడిగా తిరగడానికి వీలు లేకుండా బెంగాలు ప్రభుత్వంవారొక చట్టం తయారుచేస్తున్నారు భిక్షుక వృత్తిని నడిపించి తద్వారా డబ్బుగడించే ఏజంట్లనుకూడా ప్రభుత్వంవారు శిక్షిస్తారు. బిచ్చగాళ్లుండటానికి శరణాలయాలుఏర్పాటుచేయబోతున్నారు ఈ శరణాలయాలకయ్యే ఖర్చు యావత్తూ మొదట్లో ప్రభుత్వంవారే భరిస్తారు. బాగుంది. యుద్ధపు వాత్తిడిచేతనైనా బెంగాలు ప్రభుత్వంవారి సంస్కరణావశ్యకతను గ్రహించారు. మద్రాసుప్రభుత్వంకూడా వీరి ననుసరిస్తుందా?

* * *

శ్రీ సి. రాజగోపాలాచారిగారు కర్నూలులో మాట్లాడుతూ “శ్రీ ప్రకాశంగారికీ తనకూ మనస్పర్ధలున్న వనిగానీ, తనకూ మహాత్మా గాంధీకీ భేదాభిప్రాయా లున్న వనిగానీ తలంచడం సత్యదూరమంటూ ‘ఈ ముసలివాళ్ల కొట్లాటలకు ప్రాముఖ్యం’ యివ్వరాదని అన్నారట

* * *

రాజకీయాల్లో భేదాభిప్రాయాలుండటం ఏదేశంలోనైనా సహజమే అంతమాత్రంచాత నాయకులకూ నాయకులకూ మనస్పర్ధ లున్న వనుకోటం పొరబాటు రూజ్వెల్టుతో పోటీచేసిన వెండెల్‌కిల్కీ ఎన్నికలకాగానే అధ్యక్షుడితో చేతులు కలపలేదా? బ్రిటిషు మంత్రివర్గంలో చర్చిల్‌కూ, కార్మికమంత్రు లకూ అభిప్రాయభేదాలు లేవా? బెంగాలులో ముస్లింలీగు నాయకుడైన ఫజలుల్‌హక్కుకూ, హిందూమహాసభనాయకుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీకి పొత్తు కుదరలేదా? కాబట్టి దేశక్షేమం ప్రధానంగా ఎంచేవారికి అభిప్రాయ భేదాలు అడ్డువస్తయ్యా?

* * *

ఐనా ప్రకాశం, రాజాజీలు మునలివాళ్లేమిటి? ‘బాబ్బిలి’లో రంగాయుడు వెంకట్రాయుడుతో అన్నట్టు ‘ముసలి మొసలి గాని మునలి గాడు’ సందేహమెందుకూ? పట్టుదలలో ఎవరికెవరు తీసిపోతారు?

చైనా బ్రిటనుల మైత్రి

చేకగారి రాకవల్ల రజువైంది

జర్మని ప్రచారం అసత్యమనుటకు నిదర్శనం

లండన, ఫిబ్రవరి 10 —

మార్షలుషేకుగారు ఇండియాకు రావడమునుగురించి రాయిటరు కంపెనీ రాజకీయ విలేఖరి యీలాగు ప్రకటించాడు “చీనావారికి బ్రిటను మిత్రమండలివారికి అభిప్రాయభేదాలుకలిగాయని జర్మనువారు చేస్తున్న ప్రచారం నిరాధారమైనదని మార్షలుషేకుగారిపుడు యిండియాకు రావడంకల లోకానికి బాగావెల్లడిఅయినది వీరు ఇండియాకు రావడము దూరపు తూర్పురంగంలో యుద్ధకార్యాలను ప్రస్తుతమున్నూ భావికాలంలోను కొనసాగించుట విషయములో ముఖ్యతమమైన అంశమైయున్నది జర్మనీ జపాను ఇటలీదేశాలను వోడించుటకు బ్రిటను అమెరికా రష్యా చీనామొదలయిన దేశాలవారు యేకమనస్కులై దీక్షతో పనిచేస్తున్నారనికూడా దీనివల్ల స్పష్టముకాగలదు తూర్పున బ్రిటను మిత్రమండలివారి సేనానాయకులకు మార్షలుషేకుగారు అమూల్య మైనసలహా నియ్యగలరు

కాంగ్రెసు కర్తవ్యము - చియాంగుకైషేక్ సలహా ఇవ్వడు

ఢిల్లీసంభాషణ అనంతరం పండిత నెహ్రూ ప్రకటన

మహాత్మునకు సంభాషణవివరములు తెలుపబడుట

రాష్ట్రపతి రేపు మాట్లాడెదరు

(మా ప్రత్యేక విలేఖరి)

ఢిల్లీ, ఫిబ్రవరి 11.—

నిన్న సాయంకాలం 5 గం 20 ని కు పండిత జవహర్‌లాలుగారు మార్షలు షేకుగారితో మాట్లాడుటకు రాజప్రతినిధిమందిరము ఆవరణలో నున్న మార్షలుషేకుగారి బసగదికు వచ్చారు అక్కడ నెహ్రూగారు మార్షలు షేకుగారితో 90 ని మిషములు సేపు మాట్లాడారు తనకు మార్షలు షేకుగారికి జరిగిన సంభాషణల వివరములను నెహ్రూగారు నిన్ననే ఉత్తరముద్వారా గాంధిమహాత్మునకు తెలియజేశారు

మీరొకసారి అలహాబాదుకు రావలెనని నెహ్రూగారు మార్షలుషేకు దంపతులను ఆహ్వానిస్తారని తెలిసింది

సంభాషణల వివరములు

నెహ్రూగారు మార్షలు షేకుగారితో కూర్చుండి వారిబసలోనుంచి యీవలికిరాగానే మా విలేఖరి నెహ్రూగారిని కలుసుకొని వివరములను గురించి ప్రశ్నించెను నెహ్రూగారు మావిలేఖరితో ఇట్లు చెప్పిరి —

“నేను మార్షలుషేకు దంపతులను మళ్లీ కలుసుకో గలిగినందువల్ల నాకు చాలా సంతోషంగా వుంది నేను గురువారము నాడు ఢిల్లీనుంచి బయలుదేరుతాను మేము అనేక విషయములను గురించి మాట్లాడాము ఇండియాలోని పరిస్థితులను గురించి కూడా మేము మాట్లాడాము

కాంగ్రెసువారిపద్ధతిని కర్తవ్యమును గురించి మార్షలుషేకుగారు నాకు సలహాయిస్తారని యెవరూకూడా ఆశించరు



చైనాకు సహాయం

ఈయుద్ధంలో బర్మారోడ్డును జపానువారు ఆక్రమించుకోకుండావుండేలాగు భారతీయులుచేయవలెను ఈరీతిగా వారు చీనావారికి సహాయము చేయవచ్చును బర్మారోడ్డు మీదుగా చీనాకు సరుకులు వెళ్లడానికి నిరోధము కలిగితే చీనావారికి చాలా యిబ్బంది కలుగుతుంది కాని ప్రస్తుతస్థితిలో భారతీయులు చీనావారికి అధికమైన సహాయము చేయజాలరు చీనా స్వాతంత్ర్యముకొరకు చీనావారు జపానువారితో యుద్ధముచేయడం విషయంలో కాంగ్రెసువారు చీనావారిపట్ల మొదటినుంచీ అత్యధికమైన సానుభూతి వెల్లడిస్తూనే వున్నారు చీనావారికి ధనసహాయం చేశారు ఒక వైద్యసహాయక వర్గమును చీనాకు పంపారు ఇప్పుడుకూడా కాంగ్రెసువారు చీనావారిపట్ల అధికమైన సానుభూతిని కలిగియే యున్నారు”

సంభాషణ వివరాలు

సంభాషణగురించి అసోసియేటెడ్ ప్రెస్ వారీక్రిందివార్త పంపుచున్నారు చాంగ్‌కైషేకుతో సంభాషించినపిమ్మట మా ప్రతినిధి నెహ్రూగారిని సందర్శింప వారట్లు చెప్పిరి -

“నేను కారులో రాజప్రతినిధిమందిర బహిఃప్రాకారముద్వారకు వెళ్లేసరికి మార్షలుషేకుగారిఆఫీసరులలో ఒకరక్కడినాకోసం కనిపెట్టుకున్నారు వారుకూడా నా కారులో నెక్కారు మేము కారులో మార్షలుషేకుగారి బసనిమిత్తం యేర్పరచబడిన భవనంవద్దకు వెళ్లాము ఆ భవనంమీద బ్రిటను చీనాదేశాల పతాకములు యెగురుతూవున్నాయి అప్పుడు మార్షలుషేకుగారాభవంలో లేరు నేను వెళ్లిన ఒకపావుగంటకు వారక్కడికివచ్చారు నేను సాయంకాలం 5 గం॥ 20 నిముషాలకక్కడికి వెళ్లాను మార్షలుషేకుగారితో మాట్లాడి నేను వెలుపలకు వచ్చుసరికి రాత్రి 7 గం 20 నిమిషాలయింది నేను లేవుపార్దున్న మళ్లీ మార్షలుషేకుగారితో మాట్లాడుతాను

మహాత్మునితో సంప్రతింపు

13 వ తేది జరుగును

ఢిల్లీ, ఫిబ్రవరి 11 —

మార్షలు షేకుగారు ఎల్లుండి 13 వ తేదీ శుక్రవారమునాడు ఢిల్లీనుంచి బయలుదేరుతారు అలహాబాదులో ఆనందభవనములో మార్షలు షేకుగారికి గాంధిమహాత్మునకు సంభాషణం జరుగుతాయి అని తెలిసింది

భారత మహిళామండలివారు రేపు యిక్కడ మార్షలుషేకు పతిగారికి ఆతిథ్యమిస్తారు (అ ప్రె)

కాంగ్రెసువైఖరి మారిందు

మార్షలుషేకుగారు ఇండియాకు రావడంవల్ల యుద్ధంలో సహాయం చెయ్యడం విషయంలో కాంగ్రెసువారిపద్ధతి మారడానికేమీ కారణం కనబడదు”

అబ్దులుకలాం అజదు రేపు మాట్లాడెదరు

పండిత నెహ్రూగారు మార్షలు షేకుగారితో మాట్లాడినవెంటనే మౌలానాఅబుల్ కలాం అజదుగారిబసకు వెళ్లి సంభాషణ వివరాలను వారికి తెలియజేశారు. మౌలానాగారివారాత్రి లాహోరువెళ్లాలనుకున్నారు గాని యీవాళ వెళ్లరు రేపు మౌలానాగారు మార్షలు షేకుగారితో మాట్లాడుతారని తెలిసింది.

మార్షలుషేకుదంపతుల కార్యక్రమం

“మార్షలుషేకు దంపతులు వార్ధాకు బొంబాయికి వెళతారు అక్కడినుంచి యీనెల 15వతేదిని అలహాబాదు వస్తారు అలహాబాదులో ఆనందభవనంలో జవహర్‌లాలుగారికి అతిథులుగావుంటారు”అని తెలుస్తున్నది

ఢిల్లీ, ఫిబ్రవరి 11 —

చీనాదేశరక్షణ ప్రధానసంఘమున కిప్పుడు ప్రధానకార్యదర్శిగావున్న డాక్టరు వాంగుచుంగుహుయి, ఇండియాలో చీనాప్రధాన రాయబారిగావున్న డాక్టరు సి జే పావుగార్లు నేడు ఢిల్లీలో జవహర్‌లాలుగారిబసకు వచ్చి వారితో మాట్లాడారు

జవహర్‌లాలు మౌలానా అజదుగార్లు యీవాళ సాయంకాలం మార్షలు షేకుగారితో మాట్లాడుతారని తెలిసింది

హిందూమహాసభవారి స్వాగతము

బొంబాయి, ఫిబ్రవరి 11 —

భారత హిందూమహాసభాధ్యక్షుడు మార్షలు షేకుగారికి భారతహిందూమహాసభవారి పక్షమున స్వాగతమిస్తూ ఒక తంతివార్తను పంపారు

“మీరు చీనానాయకులందరిలో ఆదేయులు చీనాజాతివారున్నూ హిందూజాతివారున్నూ ఒక్క మతమునకు చేరినవారే ఈరెండు దేశములకు పరస్పరమైత్రి వున్నది మా సానుభూతిని మీరు చీనాప్రజల కందరికీ అందజేయవలెను”(అ ప్రె)

సైనికాభివాదన ప్రదర్శనము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 —

చాంగ్‌కైషేక్ సేనాని గౌరవార్థము నేడుదయం 11 గంటలకు ఇనుపకట్టరీమేమోరియలువద్ద, భారతీయ సైనికవిద్యాసమలు ఏర్పరుచబడెను భారత ప్రభుత్వ కార్యవర్గ సభ్యులు శాసనసభ్యులు ఇతర పెద్దఅధికారులు హాజరైరి విద్యాసములను చూచిన పిదప, చాంగ్ మహాసేనాని సైన్యముల అభివాదములను అందుకొనెను.

కీ॥ శే॥ జమ్నాలాలుబజాజ్

నేడు సాయంత్రం 4 గంటలకు స్వర్గస్థులైరి

బొంబాయి, ఫిబ్రవరి 11:—

కాంగ్రెసు కార్యసంఘ సభ్యుడును, కోశాధికారియు అగు శ్రీ జమ్నాలాలు బజాజుగారు నేడు మధ్యాహ్నం నాలుగంటలకు వార్ధాలో తమ స్వగృహమున, హృద్రోగముచే స్వర్గస్థులైరి.

భారతశాసనసభ

సమావేశప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 —

భారత శాసనసభ (అసెంబ్లీ) నేడు మధ్యాహ్నము 2 గం 30 ని॥లకు ఇనుపటి, గౌ॥ సర్ అబ్దుర్ రహీమ్‌గారి అధ్యక్షతను సమావేశమయ్యెను

అసలు సూచనలుగ 11 గం॥లకు సభ సమావేశము గావలసియుండెను కాని సభ్యులు, చాంగుకైషేక్‌గారి సన్మానమునకు జనియుండుటచే, మధ్యాహ్నము సమావేశమైరి

కె సి నియోగి, సర్ హెన్రీచార్డ్ సన్‌గార్లు రాజభక్తి ప్రమాణమొనర్చి సభ్యత్వములు స్వీకరించిరి

ప్రశ్నోత్తరముల యనంతరము సభ్యులు కీ॥ శే॥ అక్బర్ హైదరీగారిని సంస్మరించుచు ప్రస్తావించిరి.

భారత శాసనసభ - కాంగ్రెసువక్తం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 —

భారత శాసనసభ కాంగ్రెసు పక్ష కార్యదర్శియగు ఆసఫ్ అలీగారు సభ్యత్వ రాజీనామాలు దెలిపిరి —

పార్టీ సభ్యుల అభిప్రాయములకు గాంధిమహాత్ముని యెదుట కాంగ్రెసు కార్యసంఘము యొగుట సంచలనమైనదివార్ధాయందు జరిగిన అ॥ భా॥ జాతీయోపసంఘ సమావేశములో ధృవపరచబడిన బర్దోలీ తీర్మాన వలన, జాతీయ సమస్యకు సంబంధించిన అత్యంత ప్రాముఖ్యములు సమస్య లేర్పడుటవలనను, ఆ విషయముల ముగుసు తేల్చుకొనుట అవసరమగుటన, కాంగ్రెసు పక్షముగారు ఈభారత శాసనసభా సమావేశమునకు హాజరుగారాదని నిశ్చయింపబడెను అంతగా అపుడు అవసరమైతే, ఈ సమావేశపు చివరిరోజులలో హాజరగుటకు సభ్యులకు హెచ్చరికలు పంపబడును

దేశమునందిపుడు వ్యాపించియున్న అసాధారణ పరిస్థితులలో కాంగ్రెసు సభ్యులు తమశక్తిని ఇతరప్రదేశములలో కేంద్రీకరించుకొనవలసియున్నది అందుచే సభ్యులలో ప్రతివారు తమ నియోజకవర్గాలలో పర్యటన మొనర్చి కాంగ్రెసునకు ఇతోధికమగు బలం చేకూర్చుటకు ప్రయత్నింపవలెను (అ ప్రె)

చాంగ్‌కైషేకు బోధించగలడు

కాంగ్రెసు నాయకులు దాచకుండా చెప్పాలి

మాంచెస్టరు గార్డియను సూచన

లండన, ఫిబ్రవరి 10 —

మాంచెస్టరు గార్డియనుపత్రిక యిట్లు వ్రాసెను —యుద్ధంలో మన సైనికచర్యలనుబట్టి, మనం యిక్కా ఎంతో నేర్చుకోవలసియున్న దని తెలియగలదు. నేర్చుకొనే ఉద్దేశ ముంటే, మార్షలుచాంగుకైషేకుగారూ, వారి సేనానులు మనకు చాల బోధించగలరు భారతీయ రాజకీయ నాయకులవద్ద నేమీ అశింపలేము వారితో మార్షలుషేకుగారు సంప్రదించుచున్నారు ఆ నాయకులు నిర్మొగమాటంగా తమ ఇబ్బందులగూర్చి అతనికి చెప్పాలి తాను తెలుసుకొన్న విషయాలగూర్చి అతను గూడ అంతనిక్కచ్చిగనే ఇండియా ప్రభుత్వం వారికి చెబితే మనకు సహాయం చేసినవాడవుతాడు.

జావాపై దండయాత్రకు జపాను కార్యక్రమము

సొరబయా బటేవియాలకు ఒకేసారి సేనను పంపవచ్చును

మకాసార్‌పట్టణములో జపాను సేన

అమెరికను డిస్ట్రాయరుల మనకార్యములు

బటేవియా, ఫిబ్రవరి 10 —

సెలిబిసుదీవి నైరృతికోస్తాలో మకాసార్ నుండి జావా తూర్పుభాగమున నున్న సొరబయా నౌకాశ్రయముమీదను, బోర్నియో పడమటి కోస్తాలోని పాంటియానాకునుండి జావా పశ్చిమభాగములోని బటేవియా మీదను ఒకేసారి సేనను పంపుటకు జపాను ప్రయత్నించుచున్నది

జపాను కార్యక్రమం

బటేవియా, ఫిబ్రవరి 10 —

రాయిటరు ప్రత్యేకవిలేఖరి జపానుయుద్ధతంత్రమును ఇట్లూహించుచున్నాడు —

"మకాసారు సముద్రములో జరిగిన నౌకాయుద్ధములో జపానుకు చాలానష్టముకలుగుటవల్ల జపాను సైనికులను కొనివచ్చువారలు దక్షిణమునకు త్రోసుకొనివచ్చు కార్యక్రమమును రెండువారములపాటు వదలుకొనెను ఫలమ ఇప్పుడు క్రొత్తబలమును సమకూర్చుకొని ఆ కార్యక్రమము ననుసరించుచున్నది మకాసారు సముద్రము యొక్క దక్షిణపు కొనను సెలిబిసులోనున్న మకాసారు పట్టణములో జపానుసేన దిగినట్లు నేడు వెలువడిన డచ్ ప్రకటనలో కలదు మకాసారు సముద్రము బోర్నియో సెలిబిసు దీవులమధ్యనున్నది బోర్నియోలో మకాసారు కోస్తాలోనున్న బౌలిక్ పాపకులో జపానువారు, ఇటీవల క్రొత్తబలమును చేర్చుకొనిరి క్రొత్త సేనలను కొనితెచ్చి చేర్చిరి నౌకాయుద్ధములో కలిగిన నష్టమును ఈవిధముగా భర్తీచేసికొనిరి కనకనే దక్షిణమునన్నమకాసార్ పట్టణములోనికి జావలపై సేనను పంపగలిగిరి (మకాసారుపట్టణము సెలిబిసుదీవికి ముఖ్యపట్టణము) ఈ పట్టణములోని రేవుకు విమానాశ్రయమునకు జవాలోని సొరబయా నౌకాశ్రయము 450 మైళ్ల దూరముమాత్రమే. కనుక సొరబయా సేనను పంపుటకు ఈపట్టణము మంచి స్థావరముగా పనికివచ్చును. బోర్నియో దక్షిణ అగ్రమున బెంజర్మాసిను పట్టుకొనుటకుగూడ జపానుయోచన అచ్చటినుండి సొరబయా 850 మైళ్లదూరము సూటిగా దక్షిణమునున్నది కాబట్టి ఈ రెండుచోట్లనుండి జపానువారు సొరబయాపై దెబ్బకొట్టి దానిని స్వాధీనపరచుకొనుటకు తప్పక పాటుపడెదరు

బోర్నియో పశ్చిమకోస్తాలోని పాంటియానాకు రేవుపట్టణమునకు జావాకడపటి భాగంలోని బటేవియా సూటిగాదక్షిణమున నున్నది. పాంటియానాకు నుండి బటేవియాకు జపాను తన సేననుత్రోలవచ్చును బటేవియా డచ్చి ఈస్టిండీసు ముఖ్యపట్టణము మంచిరేవుపట్టణము గూడ అచ్చట గలదు

బటేవియా సొరబయాలపై జపానుసేనలు ఒకేమారు వచ్చునని చెప్పవచ్చును"

డచ్ ప్రకటన

డచ్ ప్రకటనలో ఇట్లు కలదు —

"మకాసార్ పట్టణములో శత్రుసేన అడుగుపెట్టెను డచ్ సేన తీవ్రముగా ప్రతిఘటించుచున్నది శత్రువుకు ఉపయోగపడనదేమియు లేకుండ ధ్వంసము చేసితిమి

శత్రువిమానదాడులు

జూన్నా తూర్పుభాగములోని మలాంగు విమానాశ్రయముపై 20 జపాను బాంబరు విమానములు బాంబులువేసెను గాని నష్టము కలుగలేదు సొరబయాలో జరిగిన విమాన పోరాటములో ఒక పెద్ద జపానుబాంబరు విమానము నాశనమయ్యెను

బటేవియా విమానాశ్రయములకు నష్టము

బటేవియా దగ్గరనున్న విమానాశ్రయములకు విమానదాడివల్ల కొద్ది నష్టము కలిగెను నాటిలో నున్నకొన్ని డచ్ విమానములు నాశనమయ్యెను రెండు శత్రువిమానములు కూలినవి

బోర్నియో ఆగ్నేయనైరుతి భాగములలో కొన్నిచోట్ల జపాను సైనికులు ప్రవేశించిరి

అంబాయినాలో పోరాటము

అంబాయినాలో డచ్‌సేన ఇంకను పోరాటము జరుపుచున్నది

నేవెల్ గారి రాక

మిత్రమండలి సర్వసేనానియగు వేవెల్ గారు బర్మానుండి జావాకు తిరిగి వచ్చిరి

అమెరికను డిస్ట్రాయర్లు శత్రుసైనికనావలను ముంచుట

మకాసారు సముద్రముదాటి దక్షిణమునకు జపాను సైనికనావలు యుద్ధనావలు రాకుండ అమెరికను డిస్ట్రాయర్లు ఆటంకపరచుచున్నవని రాయిటరు విలేఖరి యీ క్రింది ఉదాహరణమిచ్చెను —

"ఒకనాటి సాయంత్రం 4 అమెరికను డిస్ట్రాయరు యుద్ధనావలు ఒక జపాను క్రూయిజరును మకాసారు సముద్రములో చూచి దానిని సమీపించగా ఆ క్రూయిజరు వెనుక 8 జపాను డిస్ట్రాయర్లు కనుపించెను ఆవెనుక మరియొక 8 జపాను డిస్ట్రాయర్లు కనబడెను ఇన్ని యుద్ధనావల మరుగున జపాను సైనికులను కొనివచ్చునావలుండెను ఈ యుద్ధనావలు అమెరికను డిస్ట్రాయర్లను తరుమబుటకు ప్రారంభించెను ఆ తరుమటలో మగ్గమై జపాను సైనికులనావలను రక్షించలేకుండ ఒంటరిగా విడిచిపెట్టెను అమెరికను డిస్ట్రాయరు పారిపోవుచున్నట్లు నటించి వానకురియుచున్న ప్రదేశములోనికిపోయెను ఆవానలో నాటి గుర్తు జపాను యుద్ధనావలకు తెలియలేదు అప్పటికి చీకటిపడెను, అమెరికను డిస్ట్రాయర్లు జపాను యుద్ధనావల వంకకు ఫిరంగులు ప్రేల్చుచు ఇంకొక్కత్రోవ త్రొక్కెను. రెండువరుసల జపానుసేనల మధ్యగా ఇవి పోయెను కాని జపానువారికి అంధకారములో వీటి జాడయే కనబడలేదు ఇవి ఇకను సూటిగా పోవుచున్నవను ఊహతో జపాను యుద్ధనావలు సూటిగా పోయెనుగాని ఇవి దారితప్పించి ఇంకొక దారిగా పోయినసంగతిని తెలిసికొనజాలకపోయెను అమెరికను డిస్ట్రాయరులు ఈ విధముగా శత్రు యుద్ధనావలకన్నుగప్పి అరక్షితముగానున్న శత్రుసైనికుల నావలపైపడి వాటిలో అనేకమును ముంచివేసెను జపాను యుద్ధనావలు తిరిగివచ్చులోగా కార్యము ముగించి వెడలిపోయెను అమెరికను డిస్ట్రాయరులలో ఒక్కదానికైనను దెబ్బతగులలేదు"



రష్యాయుద్ధం

స్మాలెంస్కు, ఖార్కావు రంగాలలో సోవియటు పురోగమనము

పోరాటము నిరంతరము జరుగుచున్నది

లండను, ఫిబ్రవరి 10 —

తూర్పురంగమున నిరంతరము పోరాటము జరుగుచున్నది రష్యనులు అమిత జనసమ్మర్దముగుచున్నారు అని ఒకజర్మను ప్రకటన తెలిపినది

ఫిబ్రవరి 9 రాత్రి అంతా జర్మనులపై సోవియటుసేనలు విజృంభించి పోరాడుచుండినవి సోవియటు మిట్టమధ్యాహ్న ప్రకటన తెలిపినది

స్మాలెంస్కుజిల్లాలో, ఖార్కావుప్రాంతంలో మరికొన్ని పట్టణములు, గ్రామములను రష్యనులు తిరిగి స్వాధీనపరచుకొనినట్లు కడపటి మాస్కో అధికారప్రకటనలో తెలుపబడెను

స్మాలెంస్కు ప్రాంతమున ఎర్రసైన్యాలోని స్కీగస్తీదళములు శత్రుసేనలకును, ఒక ముఖ్య ఆయువుపట్టయిన పట్టణమునకును మధ్యనున్న రస్తాలను ఛేదించినవి

స్మాలెంస్కుకు ఈశాన్యంగా జరిగిన పోరాటమునుగురించి ఆ ప్రకటన తెలుపుచూ, ఎర్రసైన్యానికి చెందిన ఒకదళము పక్కపోటుతీసి, నూరుమంది జర్మనులను మరఫిరంగులతో హతమార్చి, కందకఫిరంగుల ప్రయోగముతో మరి 300 శత్రు అధికారులను సైనికులను జంపివేసినదని తెలిపినది

ఖార్కావు ప్రాంతమున ఎర్రసేన మరి 30 జనావాసములను ఆక్రమించినది.

ఒకదినంలో ఆరుమైళ్ల పురోగమనము

మాస్కో, ఫిబ్రవరి 10 —

ఒకనాడు 6 మైళ్లు ముందుకుసాగి, 25 గ్రామములను సోవియటుసేనలు విడిపించినట్లు మధ్యరంగమునుండి సోవియటు వార్తాసంఘము తెలిపినది. పోరాటంలో గార్డ్సుదళము ప్రశస్తంగా పనిచేసినవి పారిపోవుచున్న ఫాసిస్టులు తాము వదలిన గ్రామములను తగలబెట్టుచున్నారు రష్యను సైనికులు అనేక జర్మను శతఘ్నులను, మరఫిరంగులను, గనులను, గుండ్లను పట్టుకొన్నారు

స్మాల్వీను రంగమున స్వల్పఘర్షణ

ధాటనపై శత్రువిమానదాడి

మౌల్మీను ప్రాంతశత్రుస్థానములపై బ్రిటిషువిమానదాడి

రంగూను, ఫిబ్రవరి 10 —

సాల్వీన్ రంగమున మర్టబానుకు ఉత్తరమున కొంత సంచలనము జరుగుచున్నది అక్కడ స్వల్పశత్రుబలముతో మనసైనికులు తలపడియున్నారు, ఇతరవివరములు ఇంకా తెలియలేదు, అని సైన్యాధికార ప్రకటన తెలిపినది

విమానచర్యలు

నిన్నరాత్రి బర్మాలో ఎక్కడను విమానదాడులు జరిగినట్లు వార్తలురాలేదు నిన్న పగలు మన మెట్టసేనలకు సహాయంగా మనబాంబర్లు పోరాటవిమానరక్షణతో వెళ్లి మౌల్మీను ప్రాంతపు శత్రుస్థానములపై దాడి జరిపినవి కొన్ని శత్రు విమానములు నిన్న థాటన్‌పై దాడిజరిపినవి నష్టంగురించి గాని జనహానిగురించి గాని వివరములు తెలియలేదు

సాల్వీను నదిని దాటిరి ?

లండను, ఫిబ్రవరి 10 —

సాల్వీను నదిని తమసేనలు బలంగా దాటినట్లు జపానీయులు తెలిపినమాట లండను అధికార బృందములు ధ్రువపరచలేదు బర్మా పరిస్థితిలో మార్పు ఉన్నట్లులేదని వారంటున్నారు ఉభయపక్షముల చిన్న గస్తీదళములు అక్కడక్కడ ఇటుఅటు పడినవి దాటుచున్నవి ఇవి కేవలం కొద్ది రకం పరిశీలనా యత్నములు మాత్రమేనట

గ్రామస్థుల ధైర్యము

బొంబాయి, ఫిబ్రవరి 10

రంగూను రేడియోలో ఈక్రిందిసంగతి తెలుపబడినది —

బర్మా ఉత్తరరంగమునుండి గ్రామస్థులు ధైర్యం తెలుపుసంగతి ఒకటి తెలియవచ్చినది అడవిప్రదేశంలో తిరుగుచుండిన ఒక చిన్న సైనికగస్తీదళము కొంతమంది బర్మాలుగా, పనులుగా దుస్తులువేసుకొన్నవారిని చూచెను వారు సవాలుకు బదులీయనందున జట్టునాయకునికి అనుమానంకలిగింది తాము జపానువారని తెలుపుచూ, తుపాకులు పట్టుకొని వారు ఒక్కగ్రామంపైనుకు పారిపోవుచుండగా గస్తీదళము వారి వెంటబడెను పారిపోవుచుండిన జపానీయులు అమ్ముపాకులను వినియోగింపదలచియుండిరి గ్రామస్థులు వారిని దిట్టంగా ఎదిరించి, గస్తీదళము చేరువరకు ఆ జపానీయులను నిలిపియుంచగలిగిరి

ఫిలిప్పైన్సు సేనాని

జనరలు మాకార్థరుగారు (కుడి) ఫిలిప్పైన్సులో అమెరికా సేనాధికారి యిపుడు జపానుదాడిని నిరోధించుచున్నాడు. వారిప్రక్కన సర్ రాబర్టుబ్రూకు పాపేముగారు గలరు.

ఆస్ట్రేలియా చుట్టుప్రక్కల దీవులు

శత్రుసంరంభము హెచ్చుట

న్యూబ్రిటనులో శత్రుసేన

మెల్బోర్న్, ఫిబ్రవరి 10 —

ఆస్ట్రేలియా కుత్తరమున బిస్మార్కు ఆర్చిపెలాగోఅను పేరుతో పిలువబడుచున్న దీవుల కూటములో ఒకటగు న్యూబ్రిటను దక్షిణకోస్తాలో గాసెమ్టాలో సోమవార జపానుసేన దిగినట్లు ఆస్ట్రేలియాను ప్రకటనలో కలదు.

న్యూగినీ కోస్తాదగ్గరనున్న శత్రునావలపై ఆస్ట్రేలియను విమానములు నిన్నరాత్రి బాంబులు వేసెనని ఆ ప్రకటన తెలుపుచున్నది శత్రునావల కెంత నష్టము కలిగెనో ఇంకను తెలియలేదు

ఫిలిప్పైన్సు

తీవ్రమగు పోరాటము

క్రొత్త జపానుసేనలరాక

వాషింగ్టను, ఫిబ్రవరి 10 —

ఫిలిప్పైన్సుకు క్రొత్తసేనలను జపానువారు చేర్చిరనియు బాటాను ప్రదేశములో గత 24 గంటలలో భయంకర యుద్ధము జరిగెనని అమెరికను ప్రకటన తెలుపుచున్నది

వాషింగ్టను, ఫిబ్రవరి 10 —

అమెరికను ప్రకటనలోని వివరములు —

"బాటాను ప్రదేశములో 5 జపానుసైనిక డివిజనులలో బాగా ఆరితేరిన సైనికులున్నారు క్రొత్త జపానుసేనలవచ్చుటవల్ల అమెరికను సేనల కష్టములు మరింత ఎక్కువైనవి

బాటాను ప్రదేశములో ఉభయసేనలకు నిరంతరముగా యుద్ధము జరుగలేదుగాని జరిగినప్పుడెల్ల చాలా భయంకరముగా నుండెను. శత్రుసైనికులు చాలామంది హతులైరి 7 శత్రువిమానములు కూలినవి ఇతరరకు ఫిలిప్పైన్సులో కూలిన శత్రువిమానము 163 కాగా వీటికుండి శత్రు ఫిరంగులు రహస్యస్థలము నుండి పనిచేసెను

బాటాన్ పడమటికోస్తాలో దిగుటకు శత్రుసేన మరల ప్రయత్నించెనుగాని అమెరికమ ఫిరంగులు ఆ యత్నమును భగ్నమొనరించెను

ఫ్రెంచి రహదారినావ "నార్మండీ"

న్యూయార్కు, ఫిబ్రవరి 10 —

ఫ్రాన్సుయొక్క "నార్మండీ" అను ప్రయాణీకుల నావ మంగళవారం ఉదయం 5 గంటలకు ప్రక్కకు జరిగి మునిగిపోవుచున్నది

లిబియా

టిమిమీవద్ద గొప్పయుద్ధం జరుగవచ్చును

బ్రిటిషు విజయావకాశము

కైరో, ఫిబ్రవరి 11 —

రాయిటరు విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు —

"బొంబాయి సముద్రతీరానికు ఇంకను పడమరనే శత్రుసేన ఉన్నది

టిమిమీ-ఎమిక్లిప్రదేశము గొప్ప యుద్ధరంగముగా మారవచ్చును బ్రిటిషువారికి సప్లయిలు ముందుగావచ్చునెడల బ్రిటిషువారిచ్చుట జర్మన్ సేనపై దెబ్బకొట్టగల జర్మనులకే సప్లయిలు ముందుగావచ్చునో జర్మనులు బ్రిటిషువారిపై మొదట దెబ్బకొట్టెదరు ఎట్లనగా ఇచ్చుట ఘోరమగు యుద్ధము తప్పదనియే చెప్పవచ్చును

ఈప్రదేశములోని బ్రిటిషు సేనకు సప్లయిలు అందుబాటులో సమీపములోనున్నవి ఇచ్చుటకువచ్చుశత్రుసేనకు సప్లయిలు చాలా దూరమునుండి రాకలసియుండునను కనుక బ్రిటిషువారే మొట్టమొదటే దెబ్బకొట్టుటకు విజయమందుటకు కలుగుదును

జర్మనులకు సప్లయిలు చేరుట చాలా కష్టము గత 6 నెలల్లో నేపిల్సునుండి లిబియాలో జర్మనులకుసప్లయిలుకొనితెచ్చు ఇటాలియను నావలలో మూడవవంతు మునిగినవి మరల అన్నినావలను నిర్మించుటకున్నూ ఇటలీకి శక్తిచాలదు"

అరవ బ్రిటిషు సాయుధశకటముల డివిజను సేనానియగు ఛార్లెసు క్యాంబెల్ గారికి సర్వసేనానియగు అచిన్లెకు గారు విక్టోరియా క్రాసు అను పతకమొసగి గౌరవించిరి

"లిబియాయుద్ధంలో 29 శ మంది బ్రిటిష్ పక్షసైనికులు మరణించిరి గాయపడి క్షేమముగా తిరిగివచ్చినట్టియు మరణించినట్టియు బ్రిటిష్‌పక్షసైనికుల సంఖ్య 18 వేలు" అని బ్రిటిషు సైనికప్రకటనలో కలదు

అధికార ప్రకటన

కైరో, ఫిబ్రవరి 10 —

ఇవాళటి మధ్యప్రాచ్య సైన్యాధికార ప్రకటన యిట్లు తెలిపినది —జెనియో పెకిలీ ముత్తంగ్రేణిలోను, తెంగెడరు పడమటి విశాలప్రాంతమున మన గస్తీదళములు, సంచారవాహినులు, మరల మరుగుగా తిరిగినవి మన శతఘ్నులు కొన్ని శత్రు జట్టులపై ప్రయోగింపబడినవి కాని సన్నిహితపోరాటము జరుగలేదు దినమంతా మెట్టసైనికచర్యలకు మన పోరాటవిమానములు వత్తాసియిచ్చినవి మన బాంబర్లు శత్రు వెనకభాగమున నున్న లక్ష్యములపై జయప్రదంగా దెబ్బతీసినవి

బ్రిటిషు విమానచర్యలు

కైరో, ఫిబ్రవరి 10 —

మధ్యప్రాచ్యవిమానశాఖా రిట్లు ప్రకటించిరి — నిన్నసైరినేకాలో ముందరి ప్రాంతాలపై మన పైటగు విమానాలు అనేక విహారములు జరిపినవి కనపడినప్పుడెలా శత్రువిమానములతో కలుగొని, మనకేమీ నష్టము లేకుండా మూడు జర్మను విమానాలను కూల్చినవి ఫిబ్రవరి 8 న యుద్ధక్షేత్రమున విమానఘ్నశతఘ్నులు ఒక జర్మను విమానమును కూల్చినట్లు ఇప్పుడు తెలిసినది

సింగపూరులో యుద్ధము

సుంగెయి క్రాంజీ, సుంగెయి మండాయీల మధ్య క్రొత్త శత్రుసేన

బ్రిటిషుసేన కొంచెము వెనుకకు తగ్గుట

జోహోరు-సింగపూరు వంతెనను జపానువారు బాగుచేసిరా ?

సింగపూరు, ఫిబ్రవరి 10 —

లండనులోని బ్రిటిషుప్రభుత్వాధికారులిట్లు చెప్పిరి —

"సుంగెయిమండాయి, సముద్రములోపలికి చొచ్చుకొనివచ్చిన స్థలము జోహోరు-సింగపూరువంతెనకు సుప్పాతికమైలు పడమరగాన, ఆవంతెనమీదుగా సింగపూరు వానికిపోవు రైలుమార్గమునకు అతి సమీపమున ఉత్తరముగాను ఈ స్థలమున్నది కాబట్టి దీనికి విశేషప్రాముఖ్యము కలదు. బ్రిటిషువారు చాలా పెద్దప్రదేశము, పంరక్షించుకొనవలసియుండుటచేత ప్రతిచోట ఎక్కువసేనను వుంచుటకు వీలేదు కనుక కొంతసేనను కొనితెచ్చి ఒకచోట కేంద్రీకరించి జపానువారు ముందుకు చొచ్చుకొనిపోవుట సులభమే

శత్రుసేన సింగపూరునగరమునకు 10 మైళ్లదూరము ?

సింగపూరునగరము సింగపూరుదీవియొక్క దక్షిణ భాగముయొక్క తూర్పుకొనలో వున్నది

సింగపూరు నగరమునకు జపానుసేన పదిమైళ్లదూరమునన్నదని ఉజ్జాయింపుగా చెప్పవచ్చును కాని స్థలములు మాటికి చేసులు మారుచుండుటవల్ల నికరముగా చెప్పుటకు వలనుపడదు

వంతెనమార్గము

జోహోరు-సింగపూరువంతెనను ఒకచోట బ్రిటిషువారు పాడుచేసియుండిరి దానిని మరల బాగుచేసికొంటిమని జపానువారు చెప్పుచున్నారు గాని సింగపూరులోని బ్రిటిషుఅధికారులదగ్గరనుంచి అట్టివార్త రాలేదు అవంతెనమీదుగా జపానుసేన సింగపూరు వచ్చినట్లు నూనించువార్త రాలేదు.

బ్రిటిషు ప్రకటన

బ్రిటిషు ప్రకటన —

జోహోరు - సింగపూరువంతెకు అతి సమీపమున ఒకచోట సింగపూరు దీవిలో శత్రుసేనగిసది శత్రువిమానములు సూటిగా దిగి రోజంతయు బాంబులువేసెను చాలా ఎత్తునుండియు బాంబులువేసెను శత్రువిమానముల సంఖ్య చాలా హెచ్చుగా నుండెను

బ్రిటిషు తిరోగమనం

సుంగెయిక్రాంజీ సుంగెయిమండాయి మధ్యనున్న ప్రదేశములో బ్రిటిషువారు తీవ్రముగా పోరాడిరి గాని చివరకు కొంచెము వెనుకకు పోవలసివచ్చెను

సింగపూరు ఉత్తరకోస్తాలో రాత్రిపూట కొన్ని జపాను పిరంగిగుండ్లు మగ ఫిరంగిగుండ్లు వచ్చిపడెను

జపానుసేన సింగపూరులో ప్రవేశించిన విధము

సింగపూరులో ఆస్ట్రేలియను సేనాని ఇట్లు చెప్పెను —

"ఆదివారం రాత్రి 8 గంటలనుండి జోహోరు బహ్రూనుండి సింగపూరులో సుంగెయి క్రాంజి ప్రదేశములో జపానువారి ఫిరంగి గుండ్లు రెండువైపులనుండివచ్చి పడసాగెను ఆప్రదేశములో నిలచుట బ్రిటిషుపక్ష సేనకు చాలా కష్టముగానుండెను రాత్రి 11 గంటలకు కొలది జపానుసేన సుంగెయిక్రాంజీలో అడుగుపెట్టినది దానితో పోరుదుండగానే మరికొంత జపానుసేనవచ్చెను జపాను సేనపై బ్రిటిషువారు ఫిరంగులు ప్రయోగించిరి కాని వారిసంఖ్య చాలా ఎక్కువగుటవల్ల వారి రాకను నిరోధించుటకు వీలుకలిగినదికాదు సుంగెయి క్రాంజీ ప్రదేశమునకు మరికొంత సేనను బ్రిటిషువారుపంపిరి కాని శత్రుసంఖ్యాధిక్యతవల్ల ఆసేనలు వెనుకకు రావలసివచ్చెను వెనుకకువచ్చి ఒక సూటిగీత మీదుగానున్న ప్రదేశములో స్థిరపడినవి"

ఒకవంక ఫిరంగిగుండ్లు, బాంబులు భీకరముగా మోగుచుండగా సింగపూరులో ఒకవంక చెర్చిలో ప్రజలు శాంతముగా ప్రార్థన చేసిరి మలయా గవర్నరుగారు భోజ్యుండికి రోజు భోజనము పెట్టించు యేర్పాటుచేసిరి

మలయాలో రైలుమార్గముల ధ్వంసం

మలయాలో శత్రుసేనకు చిక్కకుండ ఏమేమి నాశనముచేసిరని బ్రిటిషుపార్లమెంటులో అడుగగా యుద్ధశాఖ కార్యదర్శియగు ఎడ్వర్డుగ్రిగ్గుగారు తూర్పుకోస్తాపడమరకోస్తాలలోని రయిలుమార్గములు నిరుపయోగమొనరింపబడెననియు, ఎంగార్ వంతెన సెరంబరకు ఉత్తరమునున్న పెద్దవంతెనలు కోలాలంపూరుకు ఉత్తరమునున్న సారంగమార్గము, సెరంబన్ వద్ద సారంగమార్గము శత్రువుకు ఉపయోగపడనియు చెప్పిరి బ్రిటిషుబోట్లలో పీలైనన్నిటిని నాశనమొనరించిన ట్లెరింగిరి

సింగపూరు డచ్ ఈస్టిండీసుల ప్రాముఖ్యం

వాషింగటన్, ఫిబ్రవరి 11 —

న్యూజిలాండుకు అమెరికన్ నౌకాదళము పోవుచున్నందుకు అమెరికన్ ప్రముఖులు సంతసించుచున్నారు

సింగపూరు పడిపోవుటలో జపాన్‌వారు డచ్ ఈస్టిండీసుపై తమ పూర్తిబలమును వినియోగింతురనట నిశ్చయము ఆ బలము వెనుకొనుటకు తగినన్ని విమానములను అమెరికాగాని, బ్రిటన్‌గాని డచ్ ఈస్టిండీసుకు పంపగలుగునా అనునదే ప్రస్తుతము అందరు అడుగుచున్న ప్రశ్న

సింగపూరును డచ్ ఈస్టిండీసును రెంటిని కోల్పోవుటో, అమెరికనుసేన ఆస్ట్రేలియా న్యూజీలాండులలో మాత్రమే శత్రువుతో పోరగలిగియుండును సింగపూరు జపాను వశమగుచో జపానును జయించుటతర్వాతచాలా కష్టమగును బర్మా-వైనారోడుపై జపాను విజృంభించును సింగపూరునుండి జపాను ఇండియాపై దెబ్బతీయుటకు గూడ వీలేర్పడును

సింగపూరు, ఫిబ్రవరి 11 —

బ్రిటిషు భారతీయ సైనికులు ఆస్ట్రేలియను సైనికులును న్యూజీలాండు సైనికులును జపానుసేనలను ఎదిరించుచున్నారు సైనికసైనికదళము వారికిబాసటగానున్నది జపాను విమానములు సూటిగా దిగి సైనికులపై బాంబులు వేయుచున్నవి లాంగిపోవలసిన దని తెలుపు కరపత్రములుగూడ పడవేసెను

వైర్లెసు సంబంధము యథారీతిగానున్నది

చుంకింగు, ఫిబ్రవరి 10 —

చైనా సింగపూరుతో మంగళవారము అర్ధరాత్రివరకు వైర్లెసు యంత్రము ద్వారా ఉత్తర ప్రత్యుత్తరములు జరుపగలిగియుండెను వైర్లెసు సంబంధము యథారీతిగా నున్నది

లండనులో పసిఫిక్ యుద్ధమండలి సమావేశం

చర్చిల్లుగారు అధ్యక్షతవహించుట

లండన్, ఫిబ్రవరి 10 —

లండనులో మావేశమునకానున్న పసిఫిక్కుయుద్ధమండలియొక్క ప్రథమసమావేశానికి చర్చిల్లుగారు నేడు అధ్యక్షతవహిస్తారు డౌనింగ్‌స్ట్రీటు 10 నెం ఇంట్లో చర్చిలుగారి మకాముదగ్గర యీసమావేశం నేడు మంగళవారం సాయంకాలము జరిగెను చర్చిలుగారు అధ్యక్షతవహించారు ఆస్ట్రేలియాకు న్న విదేశాంగమంత్రి యీడెనుగారున్నూ డచ్చియీస్టుయిండీసు ప్రధాని డా॥ రాత్రిండిగారును, న్యూజిలాండు మంత్రి ఫిట్జ్‌జెరాల్డుగారును, వాన్‌కూవర్డునీను గారును, సర్ బాన్లీపేజిగారును ఆస్ట్రేలియా తరఫున నన్నూ—న్యూజీలాండు తరఫున ఫిట్జ్‌జెరాల్డుగారును, ఇండియా తరఫున ఇండియా కార్యదర్శియును, ఇంపీరియలు వైస్రాయ్ వ్యాపారశాఖాధిపతియును సర్ ఆలన్ బ్రూకుగా, విమానవ్యవహారశాఖాధిపతి సర్ చార్లెసు పోర్టరుగారును హాజరైరి.

అయిర్లాండుకు అమెరికా మైత్రి

అయిర్లాండుకు జర్మనీ శత్రువే

డబ్లిను, ఫిబ్రవరి 10 —

అయిర్లాండు పార్లమెంటులోని ప్రభుత్వపక్ష నాయకుడగు, డిల్లాగుగారు నేడు యిట్లు చెప్పిరి

అయిర్లాండుకు అమెరికాపై ఏర్పడియున్న మైత్రిని మనము ఆధారముగా స్వీకరించవలెను

అమెరికా సంయుక్తరాష్ట్రములు మీదు జర్మనీ దురాక్రమణగా దండయాత్ర సాగించింది అమెరికాకు ఎవరు శత్రువులో వారు అయిర్లాండు ప్రజలకు కూడా శత్రువులే అమెరికా అయిర్లాండు సహాయంకోరి అండివలసినదిగా అయిర్లాండు పరిపాలనగా కంజాలదు

లిబియాకు యుద్ధసామగ్రి

ఫ్రాన్సునుండి వంపినందుకు అధిక్షేపణ

అమెరికా ప్రభుత్వము పిటిషనును హెచ్చరించుట

వాషింగ్టను, ఫిబ్రవరి 10:—

ఫ్రాన్సులో ఉత్పత్తియైన యుద్ధసామగ్రి లిబియాలో రోమెలు సేనానికి పంపుటనురించి గట్టిగా అధిక్షేపించుచు, నిన్న విషీలోని అమెరికను రాయబారి ఆడ్మిరలు లీహీ మార్నలు పెటెయినుకు ఒక లేఖను అందజేశాడని తెలిసినది. రోమెలుసేనానికి సముద్రమార్గాన, మెట్టమార్గాన ఏయే వస్తువులు ఎంతెంత చేరినవో యు నైటెడు స్టేట్సు ప్రభుత్వ విదేశాంగ కార్యాలయమునకు విపులమైన సమాచారము వచ్చినట్లు నమ్మకంగా తెలిసినది. ఈ పరిస్థితినురించి అమెరికను ప్రజాభిప్రాయం కఠినంగా అధిక్షేపిస్తున్నది. టునీసియా వ్యవహారమునురించిన్నీ, ఫ్రెంచి ఇండోచైనా గవర్నరు ఆడ్మిరలు డెకోయ జపానీయ అధికారులతో చేసుకొన్న ఏర్పాట్లనురించిన్నీ పూర్తి సంగతులు ప్రచురిస్తే ప్రజలు ఇంకా ఉద్రిక్తులు కాగలరు.

ఇక్కడి విషీరాయబారి హేయీ ఇవాళ (ముంగళవారం) సమ్నరు వెల్సుగారిని చూచి మాట్లాడెను. ఈ సందర్భంలో ఫ్రెంచివారు తలస్థానాలను దేనియందు ఏమైనా మార్పుకొన్నారా అని అతని సమ్నరు వెల్సుగారు అడిగియుందురు.

ఎడారిలో పరికివచ్చు జర్మను లారీలను ఫ్రెంచివారలలో టూనిసుకుపంపి అక్కడి నుండి మెట్టమీద రోమెలు సేనానికి సైన్యానికి చేర్చబడినట్లు నిర్ధారణగా తెలిసినది. ధాన్యంతీసుకొని ఒక ఇటాలియనునావ ఒక ఫ్రెంచిరేవు నుండి బయలుదేరి ఫ్రెంచి ప్రాంతీయ సముద్రముల ద్వారా త్రిపోలీచేరినది. టూలూనునుంచిగాని, మార్సెయిల్సు నుంచిగాని పెట్రోలు తీసుకొని ఒక ఇటాలియను టాంకరు నావ మహాఫ్రెంచి ప్రాంతీయసముద్రముద్వారా త్రిపోలికి చేరినదని తెలిసినది.

రోమెలు సేనాని సన్నాహాలు

లండను, ఫిబ్రవరి 10:—

లిబియాలోస్తా పొడుచుట మరొక కొత్త పోటు నాగించుటకు రోమెలు సేనాని సన్నాహాలు మొదలుపెట్టుచున్నాడని తెలియుచున్నది. సేకరణ, సాదవసులు విస్తారంగా శత్రువు కేంద్రీకరించుచున్నట్లు బ్రిటిషు గస్తీదళములవారు తెలిపిరి

ఉత్తరాఫ్రికాలో ఉభయపక్షములవారు గస్తీచర్యలు జరుపుచున్నవని జర్మను ప్రకటన తెలిపినది.

ఉత్తరాఫ్రికాలో నున్న రోమెలు సేనాని బలములకు ఫ్రెంచి ఉత్తరాఫ్రికాద్వారా మోటారుకార్లు, లారీలు, విమాన పెట్రోలు చేరుచున్నవని సాధికారంగా తెలిసినది.

బ్రిటిషుప్రభుత్వ అభిప్రాయము

లండను, ఫిబ్రవరి 10:—

రోమెలు సేనానికి విషీవారు సహాయం చేయుటనురించి బ్రిటిషు ప్రభుత్వం చాలా తీవ్రంగా గమనించినదని నమ్మకంగా తెలిసినది. బ్రిటిషు ప్రభుత్వంవారు యునైటెడు స్టేట్సుప్రభుత్వంతో జరూరుగా సంప్రదించుచున్నారు. అమెరికావారు ఇందునురించి విషీవారిని ఇప్పటికే అడిగియున్నారు.

శత్రు వాన్వాయిలకు టార్పెడో దెబ్బ

రెండు నావలు కూలుచుబడినవి

లండను, ఫిబ్రవరి 10:—

మంగళవారం - ఉదయం అడ్మిరాల్టీవారిట్లు ప్రకటించిరి:—

"మధ్యధరాసముద్రమధ్యభాగమున శత్రుసామాన్యాయిలపై మరొకదాడు జయప్రదమైన జాడలు కనుగొనబడినవి. జర్మనీ ఇటలీ జరిపినవి. మూడవ టార్పెడో దాడిలో పెద్ద సరుకునిండినవానకు టార్పెడో విరిచివేయబడినది. అనావ మునిగి పోయినదని నిర్ధారణలు. డిస్ట్రాయర్లు రక్షించుచుండిన మరొక నావను మునుపటి నావల ముక్కలాగా కల్లా పెద్దదైన మగ్గురకంపైన పడగా నావకు టార్పెడో తగిలించబడినది. అదినిశ్చయముగా మునిగియుండును.

యాయిబు డిస్ట్రాయర్లు, విమానములు రక్షించుచుండెడి మరొక సూడునావల ముక్కలాగా, పెద్ద సరకునావకు టార్పెడో తగిలించబడినా, దాని భవితవ్యము మనిగినవలేదు.

అమెరికన్ యుద్ధనావలు న్యూజిలాండు చేరుట

అమెరికను సేనలు హవాయినుండి వంపబడినవి

బోస్టను, ఫిబ్రవరి 11 —

అమెరికను యుద్ధనావలు న్యూజిలాండులోని వెల్లింగటనురేవుకు చేరినవి. ఇవి ప్రథమశ్రేణినావలు ఈనౌకాదళముయొక్క నాయకనౌకకూడా యీనౌకాదళముతోనే వచ్చినది అని, క్రిస్టియనుసైన్సుఅను పత్రిక ప్రకటించుచున్నది.

హవాయి దీవులలోని పెరలు రేవునుండి అమెరికను సేనలు బయలుదేరినవి. హవాయి నుండి న్యూజిలాండుకు వచ్చెను. సముద్రమార్గంలో మధ్య మహాసముద్రములో యీ అమెరికను సేనలదిగు చున్నవి.

ఒక అమెరికను నావాణా నావ ముంచబడెను

వాషింగ్టన్, ఫిబ్రవరి 11:—

హవాయి దీవుల సముద్రప్రాంతములో అమెరికను సైన్యముల గూనివచ్చు ఒక సైన్యరవాణా నావ టార్పెడోతో ప్రయోగం చేయబడుటవల్ల ముంచబడెను

చైనాకు అమెరికాఋణము

సెనెటుకమిటీ శాంక్షను

వాషింగటను, ఫిబ్రవరి 11:—

చైనాకు అమెరికా ప్రభుత్వం 50 కోట్ల డాలర్లు అప్పు యిచ్చుటకు అమెరికా ప్రభుత్వము తాలూకు సెనెటు అప్రాప్రియేషను కమిటీ ఆమోదించెను. ఒక్కనిముషంలో ఆమోదించెను.

వాషింగ్టను, ఫిబ్రవరి 11:—

ఒక జపాను డివిజను బాటాన్ ప్రదేశములోని అమెరికనులకు సప్లయిలు పోకుండ నిరోధించుటకై వినియోగింపబడుచున్నది మనిలా కొబిటేలనుండి ఒక డివిజను మనిలా సముద్రములోని అమెరికను దీవులపై ఫిరంగులు ప్రేల్చుచున్నది. ఇవన్నియు త్రోత్తగా వచ్చినసేనలు.

బాటాన్ ప్రదేశములోగాక, లూజాన్ లో ఇతర చోట్లలో గూడ జపాను సేనకలదు.

హోన్సులై, ఫిబ్రవరి 10:—

న్యూబ్రిటనులోనున్న ఆస్ట్రేలియను సేనను అద్భుత గెస్మటాలో నిన్న దిగిన జపాను సేన మట్టుపెట్టుట జరిగినదనుటకు వీలులేదు.

మిత్రమండలి యుద్ధతంత్రము

రూజ్వెల్టుగారి వివరణము

శత్రువును నిశ్శేషమొనరించుటయే లక్ష్యము సంపాదించుచున్నాము

వాషింగ్టను, ఫిబ్రవరి 11:

మిత్రమండలి యుద్ధతంత్రమును గురించి శుక్రవారం అమెరికా సం॥ రా॥ అధ్యక్షులవారు రూజ్వెల్టుగారిట్లు చెప్పిరి:—

"అమెరికా సంయుక్తరాష్ట్రములును, మిత్రమండలిలోని ఇతర దేశములును జపాను జర్మనీ ఇటలీలకన్న ఎక్కువబలమును సేనను యుద్ధసామగ్రిని సమకూర్చుకొనియున్నవి. ఈ బలము తుదకు శత్రువులను తుత్తునియలుగా అణచివేయును. ఆ బలము తయారగునట్లు, ప్రపంచమును చుట్టుముట్టు శత్రుప్రయత్నమును నిరోధించుచుండును. ఏకైకంత శత్రుసేనను సంహరించుచుండును. అమెరికాసంయుక్తరాష్ట్రప్రజలకు యుద్ధవిషయములో శ్రద్ధ క్రమముగా ఎక్కువగుచున్నది.

టాంజీరువద్ద బాంబు వేయుట

స్పెయిను విదేశాంగమంత్రి ప్రకటన

మాడ్రిడు, ఫిబ్రవరి 10:—

శనివారంనాడు టాంజీరు రేవులోకి రెనార్కా అను నావ వచ్చింది. బ్రిటిషు కాన్సులుయొక్క టపా సంచులు దీనిపయి నుండినప్పుడు ఒకబాంబు విసట ప్రేలెను. 11 మంది మరణించిరి, 36 మంది గాయపడిరి. టాంజీరు జిల్లాలో అంగుర్లు పండజాలకపోయెను. మూరుజాతివారిలోనే ఎక్కువ కల్లోలం కలిగెను. బ్రిటిషు కాన్సులు యుద్ధసామగ్రి రక్షించుటకును అల్లరి జరుగకుండుటకును స్పెయిను అధికారులు బందోబస్తులు చేసిరి.

బ్రిటిష్ సైనికులజీతములు

అధినివేశ, అమెరికను సైనికుల జీతములకంటె తక్కువగా నున్నందుకు అసమ్మతి

పార్లమెంటులో చర్చ

లండన్, ఫిబ్రవరి 10 —

అధినివేశ, అమెరికను సైనికుల కంటె బ్రిటిష్ సైనికుల జీతములు తక్కువగానున్నవి అనుటను నేడు పార్లమెంటులో చర్చకు వచ్చెను.

స్టేటు కన్నింగుహాం గారు (కాన్సర్వేటివు) ఆడ్జోగ్రన్ మెంటు ప్రతిపాదన గావించుచు బ్రిటిష్ సైనికుల జీతములు తక్కువగా నుండుటవలన సైనికులకు ఉత్సాహము తగ్గునియు, లేబర్ మంత్రి కార్మికులకు చేసినంత మేలు యుద్ధమంత్రి సైనికులకు చేయవలెననియు చెప్పెను.

మేజరు మిల్నర్

మేజర్ మిల్నర్ గారు (లేబర్) మాటలాడుచు, బ్రిటిషు సైనికుల జీతములకంటె అధినివేశ అమెరికను సైనికుల జీతములు చెట్టింపుగా నున్నవనియు ఆస్ట్రేలియా సైనికులకంటె యొక్కువ జీతములు లభించుచున్నవనియు, ఇంత యెక్కువ జీతములు కలవారితో బ్రిటిషుసైనికులు కలిసిపోరాడుట వారికి ఉత్సాహకరము కాదనియు చెప్పెను. స్థితిగతులు అసంతృప్తికరముగా నున్నవని ఆయన చెప్పెను.

యుద్ధశాఖ సహాయమంత్రి ప్రత్యుత్తరము

యుద్ధశాఖ సహాయమంత్రి సర్ ఎడ్వర్డు గ్రిగ్ గారిట్లు చెప్పిరి:—

బ్రిటిష్ సైనికుల ఉత్సాహ మెంతమాత్రము తగ్గలేదు. ఇందు విషయమై గావింపబడిన సూచన లన్నిటిని మేము సానుభూతితో విచారించితిమి. సాధ్యమైనంతవరకు సైనికులను, వారి అభీష్టములకును తగిన సౌకర్యము లన్నియు చేయుటయే మా ఉద్దేశ్యము మనము ప్రస్తుత సమయమున అన్ని దేశముల కంటె ధనికులము కాము. ఇది యుద్ధకాలపు సమస్య మాత్రమే. ఖర్చుబాధ్యత చేయుటవలన మన సైనికులు గొప్పదు పోరాడుచున్నారో ఆశీర్వాదములకే హానికలుగును. ముందు దేశముయొక్క నిరత్వమునకే భంగము కలుగును. సభ మరల సమావేశము నున్నప్పుడు ఉద్యోగుల జీతభత్యముల విషయమై సంపూర్ణచర్చ జరుగును.

ఆస్ట్రేలియాలో క్రొత్తసైనికులను చేర్చుట

ఫ్యాక్టరీలను ప్రభుత్వము నిర్వహించుట

కాన్బెరా, ఫిబ్రవరి 10:—

స్వదేశరక్షణ పటాలములో మరింత మందిని ఆస్ట్రేలియా ప్రభుత్వము చేర్చుచున్నది. పరిస్థితి కక్ష్యంలో పరిస్థితులు మరింత క్లిష్టమగుటవల్ల మరికొందరిని త్రోత్తగా సైన్యంలో చేర్చుటకు ఆస్ట్రేలియా మంత్రివర్గము నిర్ణయించెను.

జపానుసేనలు సింగపూరులో దిగిన విషయమై మంత్రివర్గ సమావేశములో చర్చింపబడెను. ఇదే సమయంలో లండనునందు జరిగిన యుద్ధమండలి సమావేశం జరగుచున్నది.

ఆస్ట్రేలియాలో ఫ్యాక్టరీలను ప్రభుత్వనిర్వహణం

ఆస్ట్రేలియా ప్రధానమంత్రికర్టిను గారిట్లు చెప్పిరి. యుద్ధము ఆస్ట్రేలియాను సమీపించుచున్నది కనుక ఆస్ట్రేలియాలోని ఫ్యాక్టరీలను గట్టిగా మొబిలువాగి ఎక్కువగుకొని నిర్వహించు పేరిగా యుద్ధసామగ్రి తయారుచేయు పలు పరిశ్రమలు దేశరక్షణకై జాతీయపరచబడును. యుద్ధావసరములకు కావలసిన పరుకులలో నియమి చవలెను అన్నిరకాలవారి ఆదాయప్రమాణములను, సమానంగా కంట్రోలు చేయవలెను.

క్రొత్తరకం ఫిరంగులు తయారుచేయబడుట

సిడ్నీ, ఫిబ్రవరి 10: —

చిన్నరకం మరఫిరంగులు, పేలేగంగా ఫ్యాక్టరీలో తయారుచేయబడవలెనని సైన్యశాఖ మంత్రి ఫోర్డుగారు ఉత్తర్వు చేసెను. ఇవి యీవరకే పటాలములకు యివ్వబడెను.

ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గ సభ

స్థానిక సంస్థలనుండి విరమించరాదనుట

విశాఖపట్నం బోర్డు వ్యవహారముల చర్చ

(ప్రత్యేకవార్తలు)

విశాఖపట్నం, ఫిబ్రవరి 11:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశము నేడిచట 15 నెలలకు తిరిగి సమావేశమయి, భావికర్తవ్యమును ఏకగ్రీవముగా నిర్ణయించుటచేత, ఆంధ్ర కాంగ్రెసు నాయకవర్గలలో చీలికలు కలవను వదంతులన్నిటికి స్వస్తి అని తేలిపోయింది. అధ్యక్షులగు ప్రకాశగారియందు యిరువరకుండిన విశ్వాసం ఏమి తగ్గలేదు.

నిన్నటి సంఘ సభలో సాయంకాలం 4 గంటలనుండి 6 గంటవరకు జిల్లా సంఘాల నిర్వహణం గురించి చర్చించబడెను. పడమట కృష్ణ, ఉత్తరవిశాఖ జిల్లాసంఘములు పనిచేయుటలేదు అనియు చర్చించబడెను. రాత్రి 9 నుండి 12 గంటవరకు స్థానిక సంస్థలలో కాంగ్రెసు పార్టీల వైఖరి యుద్ధసహాయ చర్యలనూర్చి చర్చింపబడెను. విశాఖపట్నం బోర్డులో కాంగ్రెసు పార్టీ సంఖ్య అధికంగావుండియు, వ్యవహారాలు గందరగోళంగా నున్నందున అనియమములు ఎక్కువగా నేపు చర్చించబడెను ఇపుడు విశాఖ బోర్డు అధ్యక్షులుగ నున్న స్వామి పౌబుగారిని పార్టీలో ఎక్కువ మంది బలపరచుటలేదనియు, జెయిలునుండి తిరిగి వచ్చిన ప్రాతఅధ్యక్షులు పి. ఎల్. ఎన్. రాజుగారు యుద్ధబాండులను కొనుటకు బాధ్యులయినందున వారియందు కొందరికి విశ్వాసం లేదనియు, పార్టీలో రెండుపార్టీలున్నవనియు తెలియుచున్నది. ఉభయులకు రాజీకుదిర్చి వ్యవహారాలు సరీగు గా నెరవేరే విధం గూర్చి కాంగ్రెసు నిర్మాణకమిటీవారు ఆలోచించుచున్నారు.

డిటినూలు

రాజకీయఖైదీలను విచారణ శిక్షలేకుండ కాలనిర్ణయంలేక జెయిళ్లలో నుంచిన ప్రభుత్వచర్యను ఖండించుచు కార్యవర్గము వారు తీర్మానించిరి. కార్యసంఘ కార్యదర్శులలో నొకరగు సంజీవరెడ్డిగారు సత్యాగ్రహమునకై శిక్షనుభవించిన విస్తృతమైన, నిర్బంధనం రుంచబడుట బాధకలదనియు, వారిపై ప్రభుత్వవారు మోపిన నేరాలు నిరాధారాలనియు, న్యాయంగా లేవనియు అభిప్రాయం ప్రకటించబడెను.

స్థానికసంస్థలనుండి కాంగ్రెసు సభ్యులను వెడలిరమ్మనే సూచన కమిటీవారు వదలు కొందురనియు, జరుగుచున్న బోర్డులు మునిసిపాలిటీలు ఎన్నికలందు పోటీచేయాలని నిశ్చయించుకొనియు తెలియుచున్నది.

సేవాసభ తెన్నేటి విశ్వనాథం గారి యింట తిరిగి సభ జరుగుచున్నది.

హాంకాంగులో లొంగిపోయిన బ్రిటిష్ సైనికులు

పేర్లు త్వరలో ప్రకటించబడును

ఢిల్లీ, ఫిబ్రవరి 11:—

హాంకాంగులో ఒక బ్రిటిష్ సైన్యం లొంగిపోవలసి వచ్చెను. లొంగిపోయిన ఆ సైనికులు జపానువారి వశమందు యుద్ధఖైదీలుగా నున్నారు. వీరిపేరులను జపానులోని అంతర్జాతీయ రెడ్ క్రాస్ ప్రతినిధి తెలిసికొని, వీరివారు తెలియజేయుదురు. అనంతరం వారు బ్రిటిషువారికి తెలియజేస్తారు. అక్కడినుండి యిండియాకు ఆ పేరులజాబితా తెలియగలదు కనుక కొంత ఆలస్యమగును. ఇటీవల పసిఫిక్కు సముద్రంలో జరిగిన యుద్ధములో జపానువారిచే పట్టుకోబడిన యుద్ధఖైదీల పేర్లుకూడా యిదివరలో ప్రకటింపబడును

జాగీతి వాడుక తగ్గించుట

మదరాసు ప్రభుత్వంవారు కాగితం వాడుక నూటికి 30 వంతున తగ్గించుచున్నారు. అన్నిశాఖల వుద్యోగులకు ఉత్తరువు పంపిరి. ఇండియాలో కాగితం ఉత్పత్తి తక్కువగ నుండుటచేతను, నౌకలులేక దిగుమతి తగ్గుటచేతను, ఇండియా ప్రభుత్వం రక్షణ శాఖలోనే కాగితపు వుపయోగంటచేతను పనిచేసి. ప్రభుత్వ కార్యాలయములు లంచ్ [illegible] కూడా తగ్గించవలసి.

బరిస్సాలో కాంగ్రెస్ నాయకుల అరెస్టు

కాంగ్రెసుమహాసభాధ్యక్షుని నిరసనము

ప్రజాభిప్రాయము నడంచుటకు చేసినపని యనుట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:—

ఒరిస్సా యందలి స్థితిగతులవిషయమై కాంగ్రెసు మహాసభాధ్యక్షుడగు మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాదుగారు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఫిబ్రవరి 12 తేదీన రాష్ట్రీయ శాసనసభ యొక్క బడ్జెటు సమావేశము ప్రారంభమగునున్న సమయమున ఒరిస్సాలో కాంగ్రెసు నాయకులను అరెస్టుచేయుట కొకతాఖీదుగా నలుగురు, పటకమునందలి కాంగ్రెసు నాయకులు నలుగురు మన్నది. పూరీకాంగ్రెసు నాయకులు ముగ్గురు, ఇరవుగురు శాసనసభ్యులు అరెస్టు చేయబడిరని నేను అలహాబాదులో నుండగా పిరి కృష్ణమెహతాలు గారు నాకు తెలిపియుండిరి తరువాత హరికృష్ణ మెహతాబ్ గారుకూడ అరెస్టయిరి డిఫెన్సు ఆఫ్ ఇండియా ఆక్టునుపయోగించి ఈ అరెస్టులు జరిగినవి, నిజముగా నివి త్రోత్తమంత్రివర్గమునకు ప్రతికూలముగా గావింపబడిన ఉపన్యాసములకు గాను జరిగినట్లు కనబడుచున్నది శాసనసభ సమావేశము కానున్న సమయమున ఈ అరెస్టులు జరుగుటచేత ప్రజలకు తమ అభిప్రాయములను యథేచ్ఛగా ప్రకటించుట త్రోత్తగా అధికారపదవులలోనికి దూరిన వారి కొంతమాత్రము గుర్తింపవట్లు స్పష్టమగుచున్నది. వోటర్లగా వత్తికి సంఖ్యాకుల అభిప్రాయములను ప్రకటించు వారి నోరులు మూసి, శాసనసభలో తమపై గావింపబడనున్న విశ్వాసరాహిత్య తీర్మానము నెగ్గకుండ వారు చేయదలచుచున్నారు.

మంత్రివర్గమువారి తంత్రములు

త్రోత్త మంత్రివర్గ మేపరిస్థితులలో నేర్పడినది అందరికి తెలిసి యేయున్నది. శాసనసభలో కాంగ్రెసువారికి మెజారిటీ యుండుటచేత, కాంగ్రెసువారి తోడ్పాటు లేనిది ఏ మంత్రివర్గము నిలువజాలకుండెను కనుక, దేశహిత చింతలేక, కేవలము స్వార్థమును మాత్రము చూచుకొనువారిని తమ పార్టీనుండి విడదీసి తమపక్షమునకు లాగుకొనుటకు ప్రయత్నము జరిగెను కొంతమంది వెళ్లిపోయినను కాంగ్రెసు మెజారిటీ మైనారిటిగా మారి, స్థిరమగు మంత్రివర్గ మేర్పడుటకు కారణభూతము కాజాలకపోయెను. ఐనను, ఇంక కొంతమంది ప్రభుత్వపక్షమునకు లాగుకొను తలంపుతో, 9వ సెక్షను క్రింద పరిపాలనమును అంతము చేసి త్రోత్త మంత్రివర్గ మేర్పడినట్లు ప్రకటించిరి. ఈ ఉపాయముగూడ నూతన మంత్రివర్గమునకు ఉపకరించినట్లు కనబడదు ఇప్పుడు ప్రజాభిప్రాయము నడంచి, తమకు ప్రతికూలముగానున్న శాసనసభ్యులను కొందరిని అరెస్టుచేయుటకు డిఫెన్సు ఆఫ్ ఇండియా ఆక్టును ప్రయోగించుచున్నారు. ఇందువలన ప్రస్తుతము అభిశంసన తీర్మానము నెగ్గకుండ, శాసనసభవారి నిర్ణయమునను సరించి తాము బర్తరఫ్ కాకుండ మంత్రులు చేయగలిగినను, నైతిక పరాజయమును, అంతువలన కలుగు ఫలితములను వారు తప్పించుకొనవారు. (అ. ప్రె)

భారత అసెంబ్లీ

జాతీయప్రభుత్వతీర్మానము

జోషిగారు దీనిని నుపపాదించరా?

ఢిల్లీ, ఫిబ్రవరి 10:—

నెటలో జాతీయప్రభుత్వము నేర్పడవలెనన్ని తీర్మానమును భారతఅసెంబ్లీలో పురస్కరించుటకు ఎం. ఎ. జోషీగారి కిరోజు ఢిల్లీ కన్నారు దీనికి తాము ప్రతికూలంగా వోటుచేస్తామని ముస్లిం లీగు పార్టీవారు బహిరంగముగానే తెలుపుతూవున్నారు. యూరోపియనుపార్టీవారు కూడా దీనికి వ్యతిరేకంగానే వున్నారు కాంగ్రెసుపార్టీవారు అసెంబ్లీసభకు రారు. దీనిమీద చర్చ జరిగినప్పుడు ముస్లింలీగు హిందూమహాసభ మొదలైన మతవిషయికపక్షముల నాయకులు మతవిషయములనుగూర్చి దీర్ఘోపన్యాసములు చుట్టుకుకూడా అవకాశంకలగదు. చివరకు వోటు తీసుకుంటే యీతీర్మానము నెగ్గదు గనుక జోషీగారికితీర్మానమును వుపపాదించడం సందేహాస్పదంగా వుందని తెలిసింది. (అ. ప్రె)

హిందూమత ధర్మాదాయముల బోర్డు

16 వ వార్షిక పరిపాలనా నివేదిక

మదరాసు, ఫిబ్రవరి 11:—

1940 జూలై 1 నుండి 1941 సం॥ జూన్ 30 తేదీ మధ్యకాలంలో హిందూమత ధర్మాదాయముల బోర్డు పరిపాలనమునకు సంబంధించిన నివేదికను విమర్శిస్తూ ప్రభుత్వము యీక్రింది అభిప్రాయములు తెలిపియున్నది.

బోర్డు ఆర్థిక వ్యవహారాలు యీ రీతిగా నుండెనని తెలుపబడెను. 1349 ఫస్లీలో రూ 2.15 లక్షల మొత్తం వ్యయమైనదనియు 1348 ఫస్లీలో రూ 2.38 లక్షలు ఖర్చు అయియుండెననియు దెలుపబడెను. జరుగుచున్న ఫసీ ఖర్చుకై రూ 2.19 లక్షల మొత్తం కోరబడెను. గత వర్షపు డిమాండు మొత్తం రూ 2.15 లక్షలు. వసూళ్లు మొత్తం రూ 2.42 లక్షలుండి రూ 2.56 లక్షలవరకు హెచ్చినది. 1350 ఫస్లీ అంతమున వసూలుకాకుండా నిలిచిపోయిన బాకీల మొత్తం రూ 2.84 లక్షలు. 1349 ఫస్లీలో రూ 2.70 లక్షలు బాకీలు నిలిచియుండెను.

బోర్డు అధికారంక్రింద తేబడిన దేవాలయాలు మఠాలవివరాలు లిస్టులు వివరింపబడెను. ఈఫస్లీలో బోర్డుపాలనక్రింద నుండిన దేవాలయాల సంఖ్యతం 26875, మఠాల మొత్తం 256. గత ఫస్లీఅంతమున 264 దేవాలయాలు 261 మఠాలు చేరియుండెను మదరాసు హిందూధర్మదాయములచట్టపు 57 లేక 68 సెక్షనుల ప్రకారం 25 ధర్మసంస్థలకు పరిపాలనా స్కీములు బోర్డు నిర్ణయించెను. ఈ ఫస్లీలో బోర్డు నారు యేదేవాలయము విషయమున ని ధర్మసంస్థలనాని చర్య తీసుకోలేదు.

చట్టం 38 సెక్షను ప్రకారం యీ ఫస్లీలో 78 సంస్థలు తమ లెక్కలు చిట్టా పుస్తకాలు బోర్డు పరిశీలనకు సమర్పించెను 1107 సంస్థలు, 1349 ఫస్లీలోను 837 సంస్థలు 1348 ఫస్లీలోను లెక్కలు హాజరు పరచినవి.

బోర్డు అన్యాయము కమిషనరులు పరిపాలన 338 సంస్థలను యీ ఫస్లీలో తిరిగి దీపిక గత ఫస్లీలో 285 సంస్థలు పందిస్తుండెను. వారి సంచారరోజుల సగటు సంఖ్య 97 నుండి 83 కు తగ్గెను.

దేవాలయ కమిటీలు అయిదున్నూ యీ ఫస్లీలో సరిగా వ్యవహారాలు చేసు అన్నియును తమ పరిపాలనా నివేదికలను బోర్డుకు అందజేసెను. వాటినుంచి బోర్డు అభిప్రాయాలు తెలిపెను.

సభలు:—ఈఫస్లీలో 52 మార్లు బోర్డు సభలు జరిగెను. పెనుకటిఫస్లీలో 24 సభలే జరిగియుండెను. బోర్డు ఆలోచించిన విషయాలసంఖ్య 303 నుండి 512 వరకు హెచ్చెను. కమిషనరులు జరిపిన విచారణలసంఖ్య 3163 నుండి 2268 వరకు తగ్గెను.

బోర్డు ఆర్థికస్థితి విచారణ

బోర్డుఆర్థికస్థితిం ఇతరవిషయాలను విచారణ చేయటానికి ప్రత్యేకోద్యోగిగా ది॥ ॥ ఆర్. వి. కృష్ణయ్యగారు మదరాసు శాసనసభా కార్యదర్శిగారిని ప్రభుత్వం యీఫస్లీలో నియమించెను. బోర్డు సిబ్బందిలోనికి తగ్గించవలసినన్నీ బోర్డు ఆర్థికస్థితి బాగుపరచటానికిని కొన్నిసూచనలను వీరు గావించిరి. వారు చేసిన సిఫార్సులపై చాలావరకు ఉత్తరువులు గావింపబడెను. ప్రత్యేకోద్యోగి సిఫార్సుల ననుసరించి బోర్డు ఆఫీసుయొక్క వ్యయము తగ్గించవలసిన బోర్డు సాధ్యమైనంతవరకు యత్నిపడినదుకు ప్రభుత్వం సంతోషం దెలుపుచున్నది. బోర్డు ఆర్థికస్థితిని అభివృద్ధిచేయటానికి ధర్మాదాయాల అధ్యక్షుడు కమిషనరులు యింకా శ్రద్ధ తీసుకొంటూనే యుండునని ప్రభుత్వం ఆశిస్తున్నది.

మదరాసు, ఫిబ్రవరి 11:—

నేను కలకత్తా మెయిలు ఆలస్యంగా వచ్చింది.

బకింగుహాం కెనాలు మరమ్మత్తు

మదరాసు, ఫిబ్రవరి 11:—

బకింగుహాం కాల్వలో చేనమ్బ్రిడ్జివద్ద పనివల రేవుకట్టుటకు ప్రభుత్వంవారు రూ 83,000 ఖర్చు మంజూరుచేసి ఇప్పటికే పనులు ప్రారంభించినట్లు తెలియుచున్నది. ఈ పనులు మరికొద్దిరోజులలో సమాప్తమగుటకు ఉత్సాహపరచుచున్నారు. మేము కూడా మా శక్తికొలది శత్రువును ఓడించుటకు తోడ్పడగలము.

ఖార్కోవువద్ద జర్మనీసేనలు భేదింపబడుట

మాస్కో, ఫిబ్రవరి 11:—

యీక్రేనులో ఖార్కోవు చాలా గొప్ప ఫ్యాక్టరీలు గల పరిశ్రమ కేంద్రం. ఖార్కోవుకు తూర్పుగా 4 దినముల నుండియు యుద్ధము జరుగుచున్నది. జర్మనీసేనలు నష్టమనేలు అనేక ప్రాంతములందు భేదింపబడినవి.

క్రొత్త బ్రిటిష్ ఆయుధోత్పత్తి మంత్రి

కార్యభారములను చర్చిలు వ్రధాని వివరించుట

లండను, ఫిబ్రవరి 10:—

ఇంగ్లాండులోని ఆయుధోత్పత్తి శాఖా మంత్రిగా నియమింపబడిన బీవరు బ్రూకు ప్రభువుయొక్క కార్యభారము బ్రిటిష్ ప్రధాని చర్చిల్లుగారిట్లు వివరించి చెప్పిరి.

